# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

3rd ANNIVERSARY CELEBRATIONS

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 30 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 303/ పేజీలు : 8 / వెల : రూ.5/-




మార్పు మంచిదేనా.?



## ఇక ప్రజల్లోకి జగన్..

- జిల్లాల వారీగా పర్యటనలు ఎప్పటి నుంచంటే..?
- ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు హీటెక్కుతున్నాయి..
- ఏపీలో హాట్ టాపిక్ గా మారాయి
- ఓ వైపు సోషల్ మీడియా అరెస్టులు, మరో వైపు అదానీ వ్యవహారం
- సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం
- తాడేపల్లిలో జరిగిన వైసీపీ నేతల సమావేశంలో జగన్ ప్రకటన...
- ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది
- కష్టాలు ఉన్నప్పుడు గట్టిగా నిలబడితే అధికారంలోకి వస్తాం
- సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు
- పార్టీ బలోపేతానికి వారి నుంచే స్వయంగా సలహాలు, సూచనలు
- ప్రతి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు హీటెక్కుతున్నాయి.. ఓ వైపు సోషల్ మీడియా అరెస్టులు, మరో వైపు అదానీ వ్యవహారం.. ఏపీలో హాట్ టాపిక్గా మారాయి. ఈ తరుణంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం ..2వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు హీటెక్కుతున్నాయి.. ఓ వైపు సోషల్ మీడియా అరెస్టులు, మరో వైపు అదానీ వ్యవహారం.. ఏపీలో హాట్ టాపిక్ గా మారాయి. ఈ తరుణంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు..

## కాంగ్రెస్‌ను అవే దెబ్బకొట్టాయ్..

# ఇలాగైతే కష్టమే..!!

### మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లి ఎన్నికల్లో ఊహించని దెబ్బ

### పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు.. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయి

- ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరం
- కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం?
- ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలి
- పార్టీలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యం
- ఎట్టి పరిస్థితుల్లో అందరం ఐక్యంగా ఉండాలి
- పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతిఒక్కరూ అనుకోవాలి
- పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి
- లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది
- ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది
- ఈవీఎంలతో ఎన్నికల ప్రక్రియ అనుమానాస్పదం!
- ఎన్నికల వ్యూహరచన కాంగ్రెస్ మెరుగుపరుచుకోవాలి
- ఇందుకు కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.

2 లో

**ఢిల్లీ:** మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అంచనాలను అందుకోలేని రీతిలో ఉన్న పనితీరే పార్టీకి పెద్ద సవాల్‌గా మారుతోందన్నారు. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమన్నారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే.. ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు

## ఎన్‌డీపీఎస్ చట్టం ఎంత కఠినమైందో

# అందరికీ తెలియాలి

### డ్రగ్స్ తీసుకున్నా.. సరఫరా చేసినా నేరమే..

- ఏపీలో గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధం
- "డ్రగ్స్, గంజాయి నివారణపై అవగాహన అవసరం
- నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్(ఎన్‌డీపీఎస్) చట్టం
- ఎంత కఠినమైందో అందరికీ తెలియాలి
- విద్యార్థులు, యువతకు త్వరలోనే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం
- ఈ కేసుల్లో నిందితులుగా ఉన్నవారికి ఏడాది నుంచి 20 ఏళ్ల వరకు శిక్షలు
- రూ.2లక్షలకు పైగా జరిమానా కూడా విధించే అవకాశముంది
- ఒకసారి ఈ చట్టం కింద విద్యార్థిపై కేసు నమోదైతే చాలా నష్టం జరుగుతుంది
- ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ

**అమరావతి:** డ్రగ్స్ తీసుకున్నా.. సరఫరా చేసినా నేరమేనని 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ స్పష్టం చేశారు. ఏపీలో గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈఏజీఎల్ఈ- ఈగల్)ను రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఆకే రవికృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు. "డ్రగ్స్, గంజాయి నివారణపై అవగాహన అవసరం. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టం ఎంత కఠినమైందో అందరికీ తెలియాలి. విద్యార్థులు, యువతకు త్వరలోనే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఈ కేసుల్లో నిందితులు



గా ఉన్నవారికి ఏడాది నుంచి 20 ఏళ్ల వరకు శిక్షలు ఉన్నాయి. రూ.2లక్షలకు పైగా జరిమానా కూడా విధించే అవకాశముంది. ఒకసారి ఈ చట్టం కింద విద్యార్థిపై కేసు నమోదైతే అతడికి చాలా నష్టం జరుగుతుంది" అని వివరించారు.



లగచర్ల ఫార్మాసిటీ భూసేకరణపై తెలంగాణ సర్కార్

## సంచలన నిర్ణయం..!

### కీలక ఉత్తర్వులు జారీ..!

ఫార్మా విలేజ్ ఏర్పాటు చేసేందుకు భూసేకరణ కోసం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో నిర్వహించిన గ్రామసభ రణరంగాన్ని తలపించింది.

ఫార్మా విలేజ్ కోసం భూములు ఇచ్చేదే లేదని లగచర్ల రైతులు తేల్చేయడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంది. ఫార్మా విలేజ్ ఏర్పాటు కోసం ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లగచర్లలోని 580 మంది రైతులకు చెందిన 632 ఎకరాల భూసేకరణ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం రద్దు చేసింది. అక్కడ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు మరో నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫార్మా విలేజ్ ఏర్పాటు చేసేందుకు భూసేకరణ కోసం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో నిర్వహించిన గ్రామసభ రణరంగాన్ని తలపించింది. కొడంగల్ నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. భూసేకరణకు వ్యతిరేకంగా స్థానిక రైతులు ..2వ పేజీలో

# స్మగ్లింగ్ హబ్‌గా కాకినాడ పోర్టు

### కాకినాడ పోర్టు నుంచి జరిగే అక్రమాలు ఆపుతామని గతంలో హామీ ఇచ్చా..

- స్థానిక ఎమ్మెల్యే కొండబాబు ఎప్పటి నుంచో చెబుతున్నారు..
- గతంలో రాష్ట్రంలో 30వేల మంది ఆడపిల్లలు అదృశ్యమయ్యారు..
- అలా.. చెబితే.. వెటకారంగా మాట్లాడారు..
- అదే విషయం కేంద్రం చెప్పిన తర్వాత అందరికీ అర్థమైంది
- మా పాలన పగ, ప్రతీకారాలతో ఉండదు..
- అలాగని తప్పులు చేస్తుంటే చూస్తూ ఊరుకోం..
- మంత్రి నాదెండ్ల మనోహర్ పలు చోట్ల తనిఖీలు
- 51వేల టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నారు
- కాకినాడ పోర్టుకు రోజుకు వెయ్యి నుంచి 1100 లారీలు వస్తాయి
- పౌరసరఫరాలశాఖ మంత్రి వచ్చి తనిఖీలు చేసినా
- స్థానిక అధికారులు మాత్రం సీరియస్‌గా తీసుకోవడం లేదు
- కాకినాడ పోర్టు నుంచి అక్రమాలు జరిగేందుకు వీల్లేదు
- బియ్యం అక్రమ రవాణాకు డీప్ నెట్ వర్క్ పనిచేస్తోంది
- రేషన్ మాఫియా వెనుక ఎవరున్నా వదిలిపెట్టం
- మొత్తం నెట్ వర్క్‌ను బ్రేక్‌డౌన్ చేయాలి
- రేషన్ బియ్యం పేదప్రజలకు మాత్రమే అందాలి
- కిలో రేషన్ బియ్యానికి సుమారు రూ.43 ఖర్చు అవుతోంది
- కొందరు వ్యాపారులు రేషన్ బియ్యంతో రూ.వేల కోట్ల వ్యాపారం చేస్తున్నారు
- కిలో బియ్యం రూ.73కు విదేశాల్లో అమ్ముతున్నారని తెలిసింది
- పోర్టు సీఈవోకు నోటీసులు పంపాలి
- రేషన్ బియ్యంతో పట్టుబడిన ఓడను సీజ్ చేయాలి
- కాకినాడ పోర్టులో సెక్యూరిటీ వైఫల్యం దేశ భద్రతకే ప్రమాదం
- కాకినాడ పోర్టుకు భద్రత పెంచాలని కేంద్ర హెూం మంత్రికి లేఖ రాస్తా
- సీఐడీ, సీబీఐ.. ఎవరితో విచారణ చేయించాలో త్వరలో చెబుతాం
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**కాకినాడ:** కాకినాడ పోర్టును స్మగ్లింగ్ హబ్‌గా మార్చారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడ పోర్టు నుంచి అక్రమంగా రవాణా చేస్తుండగా సీజ్ చేసిన 640



టన్నుల పీడీఎస్ బియ్యాన్ని పవన్ స్వయంగా పరిశీలించారు. అనంతరం కాకినాడ పోర్టులో ఆయన మీడియాతో మాట్లాడారు. "కాకినాడ పోర్టు నుంచి జరిగే అక్రమాలు ఆపుతామని గతంలో హామీ ఇచ్చా. దీనిపై స్థానిక ఎమ్మెల్యే కొండబాబు ఎప్పటి నుంచో చెబుతున్నారు. గతంలో రాష్ట్రంలో 30వేల మంది ఆడపిల్లలు అదృశ్యమయ్యారని చెబితే వెటకారంగా మాట్లాడారు. అదే విషయం కేంద్రం చెప్పిన తర్వాత అందరికీ అర్థమైంది. మా పాలన పగ, ప్రతీకారాలతో ఉండదు. అలాగని తప్పులు చేస్తుంటే చూస్తూ ఊరుకోం. మంత్రి నాదెండ్ల మనోహర్ పలు చోట్ల తనిఖీలు నిర్వహించి 51వేల టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నారు. కాకినాడ పోర్టుకు రోజుకు వెయ్యి నుంచి 1100 లారీలు వస్తాయి. ప్రపంచంలోని వివిధ దేశాలకు బియ్యం ఎగుమతి చేసే పోర్టుల్లో కాకినాడ చాలా ముఖ్యమైంది. కానీ, ఇక్కడ భద్రతా సిబ్బంది కేవలం 16 మంది మాత్రమే. పౌరసరఫరాల శాఖ మంత్రి వచ్చి తనిఖీలు చేసినా స్థానిక అధికారులు మాత్రం సీరియస్‌గా తీసుకోవడం లేదు. కాకినాడ పోర్టు నుంచి అక్రమాలు జరిగేందుకు వీల్లేదు. బియ్యం అక్రమ రవాణాకు డీప్ నెట్ వర్క్ పనిచేస్తోంది" అని పవన్ అన్నారు. "రేషన్ మాఫియా వెనుక ఎవరున్నా వదిలిపెట్టం. మొత్తం నెట్ వర్క్‌ను బ్రేక్‌డౌన్ చేయాలి. రేషన్ బియ్యం పేదప్రజలకు మాత్రమే అందాలి. కిలో రేషన్ బియ్యానికి సుమారు రూ.43 ఖర్చు అవుతోంది. కానీ, కొందరు వ్యాపారులు రేషన్ బియ్యంతో రూ.వేల కోట్ల వ్యాపారం చేస్తున్నారు. కిలో బియ్యం రూ.73కు విదేశాల్లో అమ్ముతున్నారని తెలిసింది. పోర్టు సీఈవోకు నోటీసులు పంపాలి. రేషన్ బియ్యంతో పట్టుబడిన ఓడను సీజ్

2 లో

సూర్య



# కాంగ్రెస్‌ను అవే దెబ్బకొట్టాయ్.. ఇలాగైతే కష్టమే..!!

**(మొదటిపేజి తరువాయి)** సూచించారు.

**క్రమశిక్షణే ఆయుధం..** "పార్టీలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యం. ఎట్టి పరిస్థితుల్లో అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతిఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. 'ఇండియా' కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది"



**ఈవీఎంలతో ఎన్నికల ప్రక్రియ అనుమానాస్పదం!..** "సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఈసీ వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ కూటమి సాధించిన ఫలితాల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు"

**ఈ ఫలితాలు మనకు కుదుపే..** "ఎన్నికల వ్యూహాన్ని కాంగ్రెస్ మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశవ్యాప్తంగా ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు మాకు పెద్ద కుదుపే. ఇందుకు కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా.. పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి" అని ఖర్గే సూచించారు.

# స్మగ్లింగ్ హబ్‌గా కాకినాడ పోర్టు

**(మొదటిపేజి తరువాయి)** చేయాలి. కాకినాడ పోర్టులో సెక్యూరిటీ వైఫల్యం దేశ భద్రతకే ప్రమాదం. కాకినాడ పోర్టుకు భద్రత పెంచాలని కేంద్ర హెూం మంత్రికి లేఖ రాస్తా. సీఐడీ, సీబీఐ.. ఎవరితో విచారణ చేయించాలో త్వరలో చెబుతాం. కాకినాడ యాంకర్ పోర్టు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంది. ఇక్కడి నుంచి కేవలం సరకులు మాత్రమే రవాణా జరగాలి" అని డిప్యూటీ సీఎం అన్నారు


# ఇక ప్రజల్లోకి జగన్..

**(మొదటిపేజి తరువాయి)** తీసుకున్నారు.. సంక్రాంతి నుంచి జిల్లాల పర్యటన చేయనున్నట్లు వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ స్వయంగా ప్రకటించారు.. తాడేపల్లిలో జరిగిన వైసీపీ నేతల సమావేశంలో జగన్ ఈ ప్రకటన చేశారు. ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని.. కష్టాలు ఉన్నప్పుడు గట్టిగా నిలబడితే అధికారంలోకి వస్తామని అన్నారు. జిల్లాల పర్యటనలో నేతలతో నేరుగా కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు.. సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభించనున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ పర్యటనలో ప్రతి బుధ, గురువారం కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు. పార్టీ బలోపేతానికి వారి నుంచే స్వయంగా సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారు. అలాగే రోజుకు మూడు, నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతో భేటీ కానున్నట్లు జగన్ తెలిపారు.

### లగచర్ల ఫార్మాసిటీ భూసేకరణపై తెలంగాణ సర్కార్

# సంచలన నిర్ణయం..!

**(మొదటిపేజి తరువాయి)** గత కొంతకాలంగా నిరసనలు కొనసాగిస్తున్నారు. అయితే ఈ క్రమంలో ప్రజాభిప్రాయసేకరణ కోసం గ్రామసభ నిర్వహించగా.. అక్కడ జరిగిన దాడిలో



అధికారులకు గాయాల య్యాయి. ఈ ఘటనలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు ఈ ఘటనపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఈ క్రమంలో లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. అయితే గిరిజనుల పోరాట ఫలితంగానే ప్రభుత్వం లగచర్ల నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ఏ అంశంలోనూ.. ఈ ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. అన్ని వర్గాల తరపున బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇదిలావుంటే, మరి ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం మరో నోటిఫికేషన్ జారీ చేస్తే రైతులు భూములు ఇచ్చేందుకు సిద్ధమవుతారా.. లేదా మళ్లీ పోరుబాట పడుతారా అన్నది చూడాలి..!

### కేసీఆర్ దీక్ష స్ఫూర్తిగా మరో

# పోరాటం చేస్తాం..

### కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

**తెలంగాణ సాధనకు కేసీఆర్ రగిలించిన ఉద్యమ స్ఫూర్తిని మళ్లీ తట్టిలేపేలా.. అప్పటి ఉద్యమాన్ని గుర్తుతెచ్చేలా... ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్‌ను ఇరుకునపెట్టేలా... రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ నిర్వహిస్తోంది బీఆర్ఎస్. మరి 33 జిల్లాల్లో బీఆర్ఎస్ దీక్షా దివస్ ఎలా జరిగింది...? కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఎక్కుపెట్టిన బాణాలేంటి...?**

తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలవనియ్యా ఇవి తరుచూ సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్‌పై చేస్తున్న వ్యాఖ్యలు.. ఇక ఈ వ్యాఖ్యలను బీఆర్ఎస్




ఫుల్ సీరియస్‌గా తీసుకుంది. ఎప్పటికప్పుడు రేవంత్ కామెంట్స్‌కి కౌంటర్లు ఇస్తూనే దీక్షా దివస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా 33 జిల్లాల్లోని అన్ని నియోజవర్గాల్లో నిర్వహించింది. బీఆర్ఎస్ పార్టీ పవర్ ఏంటో తెలిసేలా గులాబీ జెండాకు పూర్వవైభవం తెచ్చేలా దీక్షా దివస్ నిర్వహించి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అంటూ గళమెత్తింది.. అంతేకాదు.. తెలంగాణ వచ్చుడో తాను సచ్చుడో అంటూ 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఉద్యమాన్ని గుర్తుచేస్తూ సెంటిమెంట్ రగిలిస్తోంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ ఘనంగా జరిగింది.. అన్ని నియోజకవర్గాల్లోని బీఆర్ఎస్ కార్యాలయాల్లో పార్టీ జెండా ఎగరేసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు చేశారు గులాబీ శ్రేణులు. తెలంగాణ సాధకుడు కేసీఆర్ అంటూ ఎమోషనల్ స్పీచ్‌లిస్తూనే తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం రేవంత్ తరం కాదంటూ కాంగ్రెస్‌పై విరుచుకుపడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్ దీక్షా దివస్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మరోసారి ఉద్యమ బాట పట్టాల్సిన అవసరం వచ్చిందన్నారు. అప్పుడు ఎంతోమందిని బలితీసుకున్న కాంగ్రెస్.. మళ్లీ అధికారంలోకి వచ్చి ప్రజలను హింసిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ దీక్ష స్ఫూర్తిగా మళ్లీ ఒకసారి సంకల్పం తీసుకొని కాంగ్రెస్ పార్టీ మీద పోరాటం చేయాలని గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ మనం పోరాటం చేయాల్సి ఉందన్నారు. సిద్ధిపేట దీక్షా దివస్‌లో పాల్గొన్నారు హరీష్‌రావు. గతంలో బీఆర్ఎస్‌ను అంతం చేయాలన్న కాంగ్రెస్ పాచికలు పారలేదన్నారు. ఇప్పుడొచ్చిన రేవంత్‌రెడ్డి కేసీఆర్‌ను టచ్ చేయలేరంటూ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం ఎవరి తరం కాదన్నారు హరీష్‌రావు. మొత్తంగా అప్పటి ఉద్యమ స్ఫూర్తిని మళ్లీ రగిలించేలా ఇప్పటి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా.. 2028లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ దీక్ష దివస్‌కి నిర్వహించింది. మరి బీఆర్ఎస్‌కి కౌంటర్‌గా అధికార కాంగ్రెస్ ఏం చేయబోతోంది? దీక్ష దివస్‌పై ఎలా రియాక్ట్ కానుంది అన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# డిప్యూటీ సీఎంగా ఉన్న నాకే సహకరించడం లేదు..

### కేంద్రానికి లేఖ రాస్తా: పవన్ కల్యాణ్ ఫైర్

**ఇన్నాళ్లు ఒక లెక్క.. ఇప్పటి నుంచి మరో లెక్క అంటున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. కాకినాడలో ఇల్లీగల్ వ్యవహారాల అంతు తేలుస్తామంటున్నారు. యాంకరేజ్ పోర్టులో పర్యటించిన పవన్ కల్యాణ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలసత్వం వహిస్తే ఊరుకునేదిలేదంటూ వార్నింగ్ ఇచ్చారు.**

కాకినాడ యాంకరేజ్ పోర్టు అక్రమార్కులకు అడ్డాగా మారింది. కొన్ని ముఠాలు రేషన్ బియ్యం సహా పలు రకాల వస్తువులను ఓడలో విదేశాలకు తరలిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ రెండు రోజుల క్రితం సముద్రంలో బియ్యంలోడ్ వెళ్తున్న ఓడను ఛేజ్ చేశారు. సినీఫక్కీలో సముద్రంలోనే ఓడను నిలిపివేసి తనిఖీలు చేశారు. 5 కంటైనర్లలో విదేశాలకు తరలిస్తోన్న 38వేల టన్నుల బియ్యాన్ని పట్టుకున్నారు. వీటిలో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఓడను కస్టమ్స్ అధికారుల బోట్లకు కట్టేసి కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి దర్యాప్తు చేస్తున్నారు. ఓడలో భారీ ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడ్డ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి బోటులో సముద్రం లోపలికి వెళ్లారు. కలెక్టర్ షాన్ మోహన్ పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పరిశీలించారు. యాంకరేజ్ పోర్టు నుంచి టన్నుల కొద్దీ రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని



అధికారులపై మండిపడ్డారు పవన్ కల్యాణ్. పోర్ట్ ఆఫీసర్ ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్, సివిల్ సప్లై %ణూా% ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకి సైతం పవన్ కల్యాణ్ చురకలు అంటించారు. పోర్టులో అక్రమాలు జరుగుతుంటే మౌనంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అధికారుల తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. పట్టుబడ్డ బియ్యాన్ని పరిశీలించేందుకు వెళ్లిన తనకు అధికారులు సరిగా సహకరించలేదన్నారు పవన్ కల్యాణ్. బియ్యం అక్రమ రవాణా ముఠా వేళ్లూనుకుపోయినట్టు కనిపిస్తుందన్నారు. కాకినాడ తీరంలో భద్రత పేలవంగా ఉందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. భద్రతపై కేంద్రానికి లేఖ రాస్తానన్నారు.. అధికారుల పేర్లను సేకరించాలని అధికారులను ఆదేశించారు.. కాకినాడ పోర్టు స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిందని.. స్మగ్లింగ్ అనేది కేవలం బియ్యంతో ఆగదంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వంద కిలోల %=ణశ% తీసుకొస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తాను కాకినాడకు వస్తానంటే రావొద్దని కొందరు మెసేజ్‌లు చేశారని.. మంత్రి చెప్పినా చర్యలు చేపట్టడంలేదంటూ అధికారులపై మండిపడ్డారు. డిప్యూటీ సీఎంగా ఉన్న తనకే అధికారులు సహకరించడం లేదన్నారు.. ఏపీ గంజాయికి అడ్డాగా మారిందంటూ ఫైర్ అయ్యారు.. రూపాయి పెట్టుబడి లేకుండా రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లి ఆఫ్రికా దేశాల్లో కిలో 70కి అమ్ముతున్నారని పవన్ మండిపడ్డారు. అక్రమ బియ్యాన్ని తరలిస్తోన్న వారిపై చర్యలు తప్పవన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ వల్లే కాకినాడ పోర్టుకు చెడ్డపేరు వచ్చిందని ఆరోపించారు ఎమ్మెల్యే వనమాడి కొండబాబు..

# మార్పు మంచిదేనా.?

### పదోతరగతి పరీక్ష విధానం మార్పుపై ఏమంటున్నారు..

**పదో తరగతి పరీక్ష విధానంలో మార్పులు తీసుకొస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై భిన్నవాదనాలు వినిపిస్తున్నాయి. ఇంటర్నల్ మార్కులను తొలగించి, వంద మార్కులకు పరీక్షలు నిర్వహించడం మొదలు. గ్రేడింగ్ విధానాన్ని తీసివేయాలని నిర్ణయించడం వంటి విషయాలపై విద్యా సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి..**




తెలంగాణలో విద్యాశాఖ పదో తరగతి పరీక్షల విధానంలో కీలక మార్పులు చేసిన విషయం తెలిసిందే. ఈ అకాడమిక్ ఇయర్ నుంచి ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ ప్రభుత్వం ఉన్నపలంగా నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యార్థులకు తిరిగి మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టారు. గ్రేడింగ్ విధానం రద్దు చేస్తూ.. ఇంటర్నల్ మార్కులను సైతం ఎత్తివేశారు. 100 మార్కులకు ఎస్.ఎస్.సీ పరీక్షలు ఈ ఏడాది నుంచే నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. అకాడమిక్ ఇయర్ మధ్యలో హఠాత్తుగా పరీక్షల విధానాన్ని మార్చడంపై పలువురు విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. గతంలో ఇంటర్నల్ విధానంలో ఇచ్చే 20 మార్కులను ఎత్తివేసి.. 100 మార్కులకు ఫైనల్ ఎగ్జామ్ నిర్వహిస్తారు. ఇప్పటివరకు ఫలితాలను గ్రేడ్ రూపంలో ఇవ్వగా ఇకపై 600 కు ఎన్ని మార్కుల వచ్చాయో విడుదల చేస్తారు. దీంతో పాత పద్ధతిలోనే మళ్లీ టెన్త్ ఎగ్జామ్ ప్యాట్రన్ ఉండనుంది. ఈ ఏడాది నుంచే అమలు చేయనున్నట్లు ప్రకటించిన విద్యాశాఖ వంద మార్కుల మోడల్ పేపర్లను మాత్రం రిలీజ్ చేయలేదు. దీంతో ఏ సెక్షన్లో ఎన్ని ప్రశ్నలు ఉంటాయి.. ఎన్ని మార్కులకు ప్రశ్నలు ఉంటాయన్న అవగాహన విద్యార్థులకు లేకుండా పోయింది. సాధారణంగా ఇలాంటి కీలక మార్పులు అకడామిక్ ప్రారంభంలో వెల్లడించాలి కానీ మధ్యలో మార్చడంపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ప్రభుత్వం మాత్రం ప్రస్తుతం ఉన్న ఇంటర్నల్ మార్కుల విధానంతో ఆయా పాఠశాలల్లో నచ్చిన విధంగా మార్కులు వేసుకుంటున్నారని అభిప్రాయపడుతోంది. దీంతో పాటు గ్రేడింగ్ విధానంతో బాసర ట్రిపుల్ ఐటీ వంటి విద్యాసంస్థల్లో అడ్మిషన్‌ల ఎంపిక ఇబ్బంది అవుతుందని భావించింది. పోస్టల్ డిపార్టుమెంట్‌లో 10వ తరగతి అర్హతతో ఎంపిక చేసే ఉద్యోగ నియామకాల్లో మార్కుల ప్రామాణికం కావడంతో గ్రేడింగ్ విధానానికి స్వస్తి పలికినట్లు చెబుతోంది. మరోవైపు పరీక్షల 24 పేజీల ఆన్సర్ సింగిల్ బుక్ లెట్ విధానాన్ని కూడా ఈ ఏడాది నుంచే ప్రవేశపెట్టింది. గత విధానంలో నాలుగు పేజీల బుక్ లెట్ తర్వాత అదనంగా పేపర్లు ఇచ్చే వారు దీనివల్ల పేపర్లను విడిగి సర్క్యూలేట్ చేసే ఛాన్స్, మిస్ అయ్యే అవకాశం ఉందని 24 పేజీల సింగిల్ బుక్ లెట్ ను తీసుకొచ్చారు. మార్కుల విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టడం ప్రైవేటు విద్యాసంస్థలకు వెచ్చలవిడి స్వేచ్ఛ ఇచ్చినట్లు అవుతుందని విద్యావేత్తలు ఆరోపిస్తున్నారు. గతంలో మార్కుల ప్రకటనతో విద్యార్థులు ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకుంటున్నారనే గ్రేడింగ్ విధానం తెచ్చారని అంటున్నారు. ఇప్పుడు మళ్లీ విద్యార్థులను ఒత్తిడిలోకి తీసుకెళ్లేలా నిర్ణయం ఉందని విమర్శిస్తున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలను ఏ విధంగా కట్టడి చేస్తారో.. స్టూడెంట్స్ ఒత్తిడికి గురికాకుండా ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ప్రభుత్వం బయటపెట్టాలని కోరుతున్నారు. మొత్తంమీద పదో తరగతి పరీక్షల విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉన్న కన్ఫూజన్ ను ప్రభుత్వం తొలగించాలని విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు కోరుతున్నారు.

# తుఫాన్ ముప్పు బాబోయ్.!

### ఏపీకి వచ్చే 3 రోజులు కుండపోత.. ఈ జిల్లాలకు అలెర్ట్

**నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండము గత 6 గంటల్లో గంటకు 8 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ ఈ రోజు 29 నవంబర్ 2024 భారత కాలమానం ప్రకారం ఉదయం 08.గం.30 ని .లకు ,ఉత్తర అక్షాంశం 10 .6 ళీ తూర్పు రేఖాంశం 82.6 ళీవద్ద అదే ప్రాంతములో...**

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండము గత 6 గంటల్లో గంటకు 8 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ ఈ రోజు 29 నవంబర్ 2024 భారత కాలమానం ప్రకారం ఉదయం 08.గం.30 ని .లకు ,ఉత్తర అక్షాంశం 10 .6 ళీ తూర్పు రేఖాంశం 82.6 ళీవద్ద అదే ప్రాంత ములో కేంద్రీకృతమై ఉంది. ఇది ట్రింకోమలీ (శ్రీలంక)కి ఉత్తర ఈశాన్య ముగా 270 కి.మీ, నాగపట్టణానికి



తూర్పుగా 300 కి.మీ., పుదుచ్చేరికి తూర్పు ఆగ్నేయంగా 340 కి.మీ. చెన్నైకి ఆగ్నేయంగా 380 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది వాయువ్య దిశగా కదిలి, బలపడి రానున్న 6 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉంది.ఆ తర్వాత ఇది వాయువ్య దిశగా ప్రయాణాన్ని కొనసాగిస్తూ ,నవంబర్ 30 వ తేదీ మధ్యాహ్నం సమయంలో ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి దగ్గర , కారైకాల్, మహాబలిపురం తీరాల మధ్య, పుదుచ్చేరికి సమీపంలో , గంటకు 70-80 కి.మీ., గరిష్టంగా 90 కి .మీ ఈదురుగాలుల వేగంతో ఈ తుపాను తీరాన్ని దాటే అవకాశం ఉంది.

**వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచన :**

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ %ు% యానాం :- ఈరోజు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :- ఈరోజు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాల తో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు,గంటకు-30 -40 కి మీ వేగం,గరిష్టం గా 50 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది

**రేపు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు, గంటకు-30 -40 కి మీ వేగం,గరిష్టం గా 50 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది

**ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**రాయలసీమ:- ఈరోజు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాల తో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు,గంటకు-30-40 కిమీ వేగం,గరిష్టం గా 50 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది

**రేపు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు, గంటకు-30 -40 కి మీ వేగం,గరిష్టం గా 50 కి మీ వేగం తో వీచే అవకాశం ఉంది

**ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి- ఆర్డీవో



**కొవ్వూరు నవంబర్ 29 సూర్య న్యూస్ :** మండలం లోని ధర్మవరం గ్రామంలోని రోడ్లపై కోతకు వచ్చిన వరి పంటను సందర్శించి రైతులకు తుఫాను దృష్ట్యా సూచనలు ఇవ్వడం జరిగిందని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామంలోని గురువారం ధర్మవరం రోడ్లపై ఉన్న వరి ధాన్యాన్ని పరిశీలించి వర్షాలకు వరి ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీఓ సూచించారు .

## శిల్పారామం లో సంస్కృతిక కార్యక్రమాలు



**పులివెందుల నవంబర్ 29సూర్య న్యూస్** సంస్కృతి సంప్రదాయాల సమాహారం పులివెందుల పట్టణంలోని శిల్పారామంలో వారాంతపు సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం 5.45 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు మాష్టర్ రాజా, శ్రీ రాజా కళా నిలయం, పులివెందుల వారి చిన్నారులచే జానపద మరియు వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడునని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా ఆయన కోరారు.

### బాలికల సంరక్షణకు పటిష్టమైన...
## చర్యలు చేపట్టండి

**స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి**

**పాడేరు నవంబరు 29 సూర్య న్యూస్ :** బాలికల సంరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు ఎం .వేణు గోపాల్ రెడ్డి ఆదేశించారు.



శుక్రవారం పాడేరు పర్యటనలో భాగంగా స్థానిక బాల సదనాన్ని ఆయన సందర్శించారు. జిల్లా బాల సంరక్షణా కేంద్రం, శిశు గృ హ, వన్ స్టాప్ సిబ్బందితో సామావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ సిబ్బందికి లీగల్ కౌన్సిలింగ్, మెడికల్ సపోర్టు, బాలికా సంరక్షణపై శిక్షణ అందిస్తామన్నారు. బాలల డార్మెంటరీని పరిశీలించారు. శిశు గృహ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. బాల సదనంలో విద్యాకార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికలకు దుస్తులు పంపిణీ చేసారు. ఆది వాసీ మహిళా హక్కులు పరిరక్షణ సమితీ రాజమండ్రి కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ నుండి సేకరించిన లక్షరూపాయలను పోస్టు ఆఫీసులో డిపాజిట్ చేసి హుకుంపేట మండలం దొంతు రాయి గ్రామానికి చెందిన కాకరి మోక్షత పేరు మీద డిపాజిట్ చేసి సంబంధిత పత్రాలను మోక్షితకు అందజేసారు. అనంతరం కిచెన్ గార్డెన్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, ఐసిడి ఎస్, ఆర్.జె.డి. జి. చిన్మయిదేవి, పి.డి. సూర్య లక్ష్మి, సిడిపి ఓ ఝాన్సీ లక్ష్మి, బాల సదనం సూపర్ఇండెంట్ ఊర్మిళ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షురాలు రాధ, కమిటీ సభ్యులు, ఆదివాసీ మహిళా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎస్. గంగరాజు, కమిటీ సభ్యులు బాల సదనం సిబ్బంది, ఐసిడి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మెడికల్ కళాశాలలో క్లాస్ 4 ఉద్యోగాలు
## స్థానిక గిరిజనులకు కల్పించాలి

**కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు**

**పాడేరు నవంబర్ 29సూర్య న్యూస్:** పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో హాజరై మెడికల్ కళాశాలలో క్లాస్ 4 వివిధ కేటగిరిల



సంబంధించిన ఉద్యోగాల నియామకానికి సంబంధించి ఇచ్చిన నోటిఫికేషన్ లో స్థానిక గిరిజనులకు ఉద్యోగా అవకాశాలు కల్పించాలని కలెక్టర్ దినేష్ కుమార్ కి పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. గిరిజన ప్రాంతంలో యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. ప్రస్తుతం GO నెంబర్ 3 సుప్రీం కోర్టు రద్దు చెయ్యడం వలన గిరిజన ప్రజలు ఉద్యోగా అవకాశాలు కోల్పోతున్నారు, ఇటీవలే పాడేరు మెడికల్ కళాశాలలో విడుదల చేసిన క్లాస్ 4 ఉద్యోగాలు స్థానిక గిరిజనులకు కల్పించాలని కోరారు.

## డిసెంబర్ 8న మెగా పేరెంట్స్ సమావేశం

**తాళ్ళపూడి నవంబర్ 29 సూర్య న్యూస్ :** డిసెంబర్ 8న నిర్వహించబోవు మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహణపై రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్సులో భాగంగా తాళ్లపూడి




మండలంలోని ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేగేశ్వరపురం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయబడిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు ఈ కాన్ఫరెన్సులో మెగా పేరెంట్స్ నిర్వహణ రోజు నిర్వహించవలసిన కార్యక్రమాలను గూర్చి వివరించి ఈ సందర్భంగా ఎంఈఓ-1 సి హెచ్ బాలామణి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అవగాహన పొంది కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు ఈ సందర్భంగా ఎంఈఓ- 2 నెహ్రూజి మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహణపై ఏవైనా సందేహాలు ఉంటే తప్పనిసరిగా మండల విద్యా శాఖాధికారులను నిరభ్యంతరంగా అడిగి సమావేశాన్ని నిర్వహించుకోవాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని విద్యా శాఖ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, మరియు స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లచే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది .

### కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...
# కార్తీక వన సమారాధన

**కాకినాడ బ్యూరో నవంబర్ 29 సూర్య న్యూస్ :** కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. గురువారం కాకినాడ సాంబమూర్తి నగర్ లో కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ అభివృద్ధిలో దాసరి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు కాకినాడ లారీ యూనియన్ కు రాష్ట్రంలోనే మంచి గుర్తింపు ఉందన్నారు.



అన్ని చోట్ల యూనియన్లు ఉన్నప్పుడకి కాకినాడ లారీ యూనియన్ ఒక గుర్తింపు ఉందన్నారు. 1962 ఈ యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మూడు యూనియన్ ఒక యూనియన్ గా చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిటీ అధ్యక్షుడు వీరు, టీడీపీ నాయకులు సాయిబాబా, ఒమ్మిబాలాజీ,యునియన్ నాయకులు అల్లంరాజు, గణేష్, ఉపాధ్యక్షులు కె అర్జున్ రాజు ఉపాధ్యక్షులు కె సత్యనారాయణ సిహెచ్ సత్యనారాయణ సంయుక్త కార్యదర్శిలు హెూదా శ్రీను, వై సత్తిబాబు, కే సతీష్, కె వీరభద్రరావు, కె రవి, నాగ వర్మ ,ఎన్ సూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఆయుర్వేద ప్రదాత ధన్వంతరి
## జయంతి వేడుకలు

**కాకినాడ బ్యూరో నవంబర్ 29సూర్య న్యూస్** సామాన్యులకు సైతం ఆయురారోగ్యాలను అందించాల నే లక్ష్యంతో ఆయుర్వేద వైద్యాన్ని అందించిన ధన్వంతరి స్వామిని ప్రతి



ఒక్కరూ స్మరించుకోవాలని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ రాంజీ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి ఘనంగా జరిగింది. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాస బహుళ త్రయోదశి రోజున ధన్వంతరి జయంతిని జరుపుకుంటామని అన్నారు. దీపావళి ముందు వచ్చే త్రయోదశిన ఉత్తర దేశ ప్రజలు ధన్వంతరి జయంతిని జరుపుకుంటారని కార్తీక మాసంలో వచ్చే త్రయోదశిని మన ప్రాంత ప్రజలు జరుపుకుంటారని అన్నారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ విష్ణుమూర్తి అవతారమైన ధన్వంతరిని పూజించడం వలన సమస్త రోగాలు తొలగుతాయని అన్నారు. సకల జనులకు ఆయన ఆయుర్వేద వైద్యాన్ని సూచించారని అన్నారు. ఈ వైద్య విధానంతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని అన్నారు. తొలుత భగవాన్ చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం ఆయుర్వేద వైద్యులు డాక్టర్ రాంజీ, డాక్టర్ రమేష్ లను అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇ%శీ%డుగుల ప్రసాద్ నాయుడు, రవిశంకర్ పట్నాయక్, చింతపల్లి సుబ్బారావు, కె. ఉషారాణి, రాజా ,నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఎస్. నగేష్, విజ్జపురెడ్డి ఏసుబాబు, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థి బొర్ర గోపి మూర్తికి
## మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

**కుక్కునూరు నవంబర్ 29 సూర్య న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించండి అని సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ పిలు పునిచ్చారు.



శుక్రవారం నాడు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి గోపిమూర్తి గెలుపు కోరుతూ మండల కేంద్రం లో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ, ఉభయ గోదావరి జిల్లాలో గత ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మరణం తర్వాత ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఇన్ని రోజులు కార్మికులకు, ఉద్యోగులకు, పెన్షనర్లకు, నిర్వాసితుల గొంతు అయి నినదించిన సాబ్జి వారసత్వం పిడిఎఫ్ అభ్యర్థిగా గోపి మూర్తి పోటీ చేస్తున్నారని, గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు.ప్రజల తరుపున ఎవరైనా నికరంగా నిలబడ్డారంటే అది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమేనని, సమస్యలు పై శాసన మండలిలో గళమెత్తాలి పోరాటాలకు అండగా నిలబడేది వారేనని, పిడిఎఫ్ ఎమ్మెల్సీ లు ఎలా పని చేస్తారు అనే దానికి సాబ్జి జీవితం ఆదర్శం అని అన్నారు. కావున డిసెంబర్ 5వ తేదీ జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటు ఉన్న ప్రతి ఒక్కరు మీ మొదటి ప్రాధాన్యత ఓటు గోపీమూర్తికి వేసి న్యాయని గెలిపించాలని, ప్రజల మాటను శాసన మండలికి పంపించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బియ్యన శ్రీను, యుటిఎఫ్ మండల అధ్యక్షులు వాంకుడోత్ నాగేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం విచ్చేసిన
## కొత్తూరు బసవేశ్వర శివాచార్యులు

**ఘన స్వాగతం పలికిన సహాయ పీఆర్ఓ వ్యాసరాజాచార్యులు**

**మంత్రాలయం నవంబర్ 29 సూర్య న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం శుక్రవారం ఉదయం జుక్తిహీరేమఠం స్వామీజీలు డా



కొత్తూరు బసవేశ్వర శివాచార్యులు వచ్చారు. వీరు శ్రీ మఠం కారిడార్ కు చేరుకోగానే శ్రీ మఠం అధికారి హెూన్నాలి వ్యాసరాజాచార్యులు ఘన స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకొని విశేష మంగళ హారతులు చేపట్టారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది, సెక్యూరిటీ సూపర్వైజర్లు ,కానిస్టేబుల్ రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు ఉపాధ్యాయుల
## మెగా సమావేశం

**గోపాలపురం నవంబర్ 29 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 7న పాఠశాల వ్యవస్థకే అతి పెద్ద పండుగగా "మెగా పేరెంట్స్ టీచర్స్ " సమావేశం



నిర్వహించాలని, మండల విద్యాశాఖ అధికారి.జి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక , జిల్లా పరిషత్ హైస్కూల్లో సమావేశం నిర్వహించారు. ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలలు బలోపేతం చేయడానికి, విద్యార్థి వికాసానికి, పాఠశాలలో నెలకొన్న ప్రధాన సమస్యలపై పరిష్కారానికి వేదికగా నిలుస్తోందని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణాన్ని నిర్మిస్తోందని అన్నారు. ప్రతి పాఠశాలలో విజయవంతంగా నిర్వహించాలని కోరారు. నూతన కమిటీల ఏర్పాటు, తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించాలని, బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి. 2 ఏ. మహేశ్వరరావు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

### డిసెంబర్ 9వ తేదీన భారతీయ ధర్మ పరిషత్ ఆధ్వర్యంలో...
# గోవుల పరిరక్షణకు పాదయాత్ర

**అనంతరం భారతీయ ధర్మ పరిషత్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ లో స్వామీజీల ప్రవచనాలు**

**కాకినాడ బ్యూరో గండేపల్లినవంబర్ 29 సూర్య న్యూస్** గండేపల్లి మండలం తాళ్లూరు జియ్యన్నమఠంలో భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి భారతీయ ధర్మ పరిషత్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లూరు మఠం మఠాధిపతి పరమ పూజ్య పొడుగు వెంకట సత్యనారాయణ ప్రసాదాచార్య స్వామీజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ ధర్మ పరిషత్ జాతీయ అధ్యక్షులు డాక్టర్. కృష్ణ చర్నానంద భారతి స్వామి వారు ఆదేశాలతో డిసెంబర్ 9వ తేదీ సోమవారం కాకినాడ జిల్లా లో భారతీయ ధర్మ పరిషత్ కార్యాచరణ సమావేశం నిర్వహించి గో సంరక్షణ, భారతీయ సనాతన ధర్మ సంరక్షణ కోసం డిసెంబర్ 9వ తేదీ సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు జగ్గంపేట హై స్కూల్ దగ్గర ఉన్న సోమాలమ్మ గుడి




వద్ద నుండి కొంగల రావిచెట్టు వరకు పాదయాత్ర నిర్వహిస్తామని ప్రతి ఒక్కరూ ధర్మాన్ని పాటిస్తూ సనాతన ధర్మాన్ని, హిందూ ధర్మాన్ని గౌరవించాలని కోరారు. పాదయాత్ర అనంతరం లైన్స్ క్లబ్ ఆడిటోరియంలో డాక్టర్. కృష్ణ శరణానంద భారతి స్వామి, విస్మయ నంద గిరి స్వామి,సత్యదానంద గిరి స్వామి, ఆబేదా నందగిరి స్వామి, దేవకి మాతాజీ, స్కంద దేవానంద్ గిరి స్వామి వారు ప్రవచనాలు అందిస్తారని కావున భక్త మహాశయులందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతారని మనవి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమానికి పలువురు స్వామీజీలు కూడా హాజరవుతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సాయి, కురుమళ్ళ శ్రీను, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామి వారిని
# దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

**పెదపూడి నవంబర్ 29సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా అనపర్తి నియోజక వర్గం పెదపూడి మండలం పెద్దడ గ్రామంలో కొలువైయున్న శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ



కమిటీ వారు శుక్రవారం ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు ఆలయ కమిటీ మరియు ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ పురుషోత్తమ శర్మ ఆలయ మర్యాదలతో ఘనంగా ఆహ్వానించారు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు గావించి తదుపరి ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన వన సమారాధన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక మాసం వన సమారాధన అంటే కులాలుకతీతంగా అందరూ ఒకటిగా ఏర్పడి జరుపుకునే మహోన్నత కార్యక్రమమని ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా ఒకరికొకరు సాయపడుతూ ప్రగతికి సహకరించాలని ఉద్దేశంతో పూర్వీకులు ఈ ఆచారాన్ని మొదలుపెట్టారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పెదపూడి మండల ఎన్డిఏ నాయకులు, పెద్దాడ గ్రామ ఎన్డిఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో మావుళ్ళమ్మ
## మూలవిరాట్ ఆలయం మరియు ప్రహరీ గోడనిర్మాణం

**తాళ్ళపూడి నవంబర్ 29 సూర్య న్యూస్ :** మండలం లో ప్రక్కిలంక గ్రామ దేవత గా కొలువుదీరి ఉన్న శ్రీ మావుళ్ళమ్మ తల్లి మూలవిరాట్ ఆలయ నిర్మాణానికి దాతలు ముంబై





వాస్తవ్యులు కేశిరాజు రామ లింగేశ్వరరావు 25,000/- రూ తాళ్లపూడి బీసీ నాయకులు ఉడతా వీరేంద్ర 30,000 /- అంపోలుపోలయ్యకుమారుడు అంపోలుశివ పదివేల రూపా యలు విలువచేసే ఇటుక సొలసకాశీ విశ్వనాథం ఐదువేల రూపాయలు విలువగల సిమ్మెంటు ఐరన్, సుంకర గంగరాజు 15 బస్తాల మెటల్ పోసామణికుమారి 5000 రూపాయలు కొనపాల గోపి మూడువేల రూపాయలు రేకపల్లిసత్యనారాయణ ఐదు బస్తాల సిమెంటు ముళ్ళపూడి భానుమూర్తి మూడు బస్తాలు సిమెంటు వంగా జయలక్ష్మి 5వేల రూపాయలు బోడపాటి కృష్ణ వెయ్యి రూపాయలు జట్టా నాగరాజు 5000 రూపాయలు కొండూరి మురళీకృష్ణ 2,350 వెంపా కృష్ణ ట్రాక్టరు ఇసుక, గుల్లివేదుళ్ళరాజు కొంత ఐరన్ పట్నాల మణికంఠ రెండు బస్తాలు సిమెంటు గుల్లి శ్రీను ఒక బస్తా సిమెంట్ సహకరించడంతో మావుళ్ళమ్మ కమిటీ వారు మూలవిరాట్ మావుళ్ళమ్మ అమ్మవారికి ఆలయ నిర్మాణం ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు త్వరలో గోపర నిర్మాణం కూడా పూర్తి చేయడం జరుగుతుంది అని తెలిపారు శ్రీ మావుళ్ళమ్మ తల్లి మూలవిరాట్ విగ్రహం 15- 16 శతాబ్దానికి చెందినదిగా కాకినాడ పురావస్తు శాఖ వారు గుర్తించడం విశేషం దాతలు గ్రామస్తుల సహకారంతో అతి తక్కువ సమయంలో ప్రక్కిలంక మావుళ్ళమ్మ ఆలయం అత్యంత సుందరంగా తయారు చేయడం జరిగిందని ఇంకా గుడికి పెయింట్స్ మరియు గుడి ఆవరణలో టైల్స్ వంటి పనులు మిగిలి ఉన్నాయని దాతలు ఎవరైనా ఉంటే కమిటీ వారిని సంప్రదించాలని అలాగే ఇప్పటివరకు ప్రతి కార్యక్రమంలోనూ సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని కమిటీ వారు తెలిపారు.

## ప్రతిపక్షంలో ఉండగా ఏదైతే రైతులు సమస్యల గురించి
## పోరాడేమో అధికారంలోకి రాగానే ఆ సమస్యలు
# పరిష్కరించాం : ఎమ్మెల్యే నల్లమిల్లి

**కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు సంతోషంగా ఉన్నారు**

**పెదపూడి నవంబర్ 29 సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం లోని పలు గ్రామాల రైతులను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి





రామకృష్ణారెడ్డి వారి వారి పంట పొలాలకు వెళ్లి పరిశీలించి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు సంతృప్తికరంగా ధాన్యం అమ్ముకోగలుగుతున్నారని గత ఐదేళ్ళు సిఎంఆర్ కి ధాన్యం అమ్మిన రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చిందని మద్దతు ధర లభించ కపోవడం ఒక సమస్య అయితే ధాన్యం అమ్మిన తర్వాత రైతులకు సొమ్ములు ఎప్పటికి వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదని కానీనేడు సిఎంఆర్ కి అమ్మిన 24 గంటల లోపులోనే రైతుల అకౌంట్లలోకి నేరుగా డబ్బులు పడుతున్నాయని రైతులే చెప్పడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏదైతే రైతులు ఎదుర్కొంటున్న సమస్యని తెలుగుదేశం పార్టీ లేవనెత్తిందో ఆసమస్యని నేడు అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించడం జరిగిందని ముఖ్యంగా కాలువల్లో తూడు పేరుకుపోయి సాగునీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సమస్యని పరిష్కరించడం జరిగిందని వాతావరణం సహకరించి సకాలంలో ధాన్యాన్ని రైతులు తెచ్చుకోవడం మరోప్రక్క రైతులను రైస్ మిల్లర్లను కో ఆర్డినేట్ చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో రైతులు నేడు చాలా సంతృప్తిగా ఉన్నారని కాకినాడ జిల్లాకి చెందిన పెదపూడి మండల రైతులు రేపు రబీ పంటను తూర్పుగోదావరి జిల్లాలో అమ్ముకునే వెసులుబాటు కల్పించమని కోరారని ఇప్పటికే పౌర సరఫరా శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ తో నేను సదరు విషయంపై చర్చించడం జరిగిందని. తప్పనిసరిగా రైతులు కోరిన వెసులుబాటు కల్పించడం కోసం మేం కృషి చేస్తానని గోనె సంచుల విషయంలో తలత్తుతున్న ఇబ్బందులను కూడా తొలగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండల ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# సీటు వదలని ఫెవికాల్ వీరుడు...!

**ప్రభుత్వం మారినా...మారని ఓ షాడో అధికారి...?...మండలంలో అధికారులందరూ మారినా...ఈ అధికారి మాత్రం అలానే చలామణి...!**

**ఏ ప్రభుత్వం ఉన్నా చలామణి మాత్రం నాదే...! ... ఆ అధికారి తీరుపై అటు మండల ప్రజలు,ఇటు పార్టీల నేతలు తీవ్ర వ్యతిరేకం...!**

**పెద్దకడుబూర్ నవంబర్ 29 సూర్య న్యూస్:** మండలంలో ఓ వ్యవసాయ అధికారి షాడో అవతారం ఎత్తి ప్రభుత్వం మారినా తాను మాత్రం మారకుండా ఉన్నచోటే తిష్ట వేసుకుని ఫెవికాల్ తన కుర్చీకే అతుక్కొని ఉన్నాడంటూ ప్రజలు మరియు ఇతర పార్టీల నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.ఆ షాడో అధికారిపై ఇప్పటికే మండలంలోని పలువురు ప్రజాసంఘాల నేతలు, ప్రజలు, రైతులు వివిధ పార్టీల నేతలు సైతం ఆయన తీరు పై అసంతృప్తిని వేద జల్లుతున్నారు. ఇదిలా ఉన్నా కూడా మండలంలో గత ప్రభుత్వం నందు వైసిపి ప్రభుత్వానికి అండగా ఉంటూ తాను చెప్పిందే శాసనంగా తన ఉద్యోగ ధర్మాన్ని సైతం పక్కనపెట్టి మరీ.. పార్టీ కార్యకర్తల వ్యవహరించారు. అంతేకాకుండా పెద్దకడబూరు మండలంలో గత ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం




ఉన్నప్పటి నుంచి కూడా మండల వ్యవసాయశాఖాధికారిగా విధులు నిర్వహిస్తూ.. అందిన కాడికి తనకిష్టం వచ్చినట్టుగా వ్యవహరించటం ఆ అధికారి వంతుగా మారింది. అదేవిధంగా ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ శాఖలలోని అందరూ అధికారులు బదిలీ అయ్యారని అయితే సదరు అధికారి మాత్రం ఎవరు వచ్చినా నాకేం సంబంధం అంటూ పార్టీలు మారిన తాను మాత్రం మారక , సంబంధిత శాఖలో తనకు తోచిన విధంగా పనిచేయటం గమనార్హంగా మారింది. దీంతో ఆ అధికారి తీరుపై మండలమంతా ఆ నోట ఈ నోట చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా సదరు షాడో అధికారిని నిరంతరం ఇక్కడే పనిచేసేలా కాకుండా బదిలీ చేసి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పలు సంఘాలు, వివిధ పార్టీల నాయకులు సైతం వేచి చూస్తున్నారు. మరి ఆ అధికారి బదిలీ ఇప్పటికైనా జరుగుతుందా లేదా అనేది వేచి చూడాలి మరి...!

## మానవుడిని మాధవుడిగా తయారు చేయగల
# దివ్య గ్రంథమే భగవద్గీత... వివేకానంద

**బిక్కవోలు నవంబర్29 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్లో 'ట్రూత్ వివేకామృతం'



ఆధ్యాత్మిక విజయోత్సవ వేడుకలను ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలభద్రపురం లోని స్థానిక ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్లో నవంబరు 30 నుండి డిసెంబరు 6 వ తేదీ వరకు, అంటే ఒక వారం రోజుల పాటు " అద్వైతామృత వర్షిణి- భగవద్గీత" అన్న అంశంపై "ట్రూత్ స్పిరిట్యువల్ ఆర్గనైజేషన్ " వ్యవస్థాపకులు, ఆత్మజ్ఞాన ప్రబోధకులు గురువర్యులు శ్రీ వివేకానంద ప్రవచనం ఉంటుందని ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ వివిధ కార్యక్రమాలు ఉంటాయని మానవుడిని మాధవుడిగా మలచ గలిగే దివ్య గ్రంథం భగవద్గీత అని, భగవద్గీత యొక్క అంతరార్థాన్ని సరైన రీతిలో అర్థం చేసుకుంటే మానవాళి అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని గురువర్యులు వివేకానంద అంటూ ఉంటారని వారు అన్నారు.ఈ వేడుకలకు దేశవిదేశాల నుంచి సాధకులు హాజరవుతారని నిర్వాహకులు తెలియ జేసారు.

## వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన
# కపట్రాళ్ల బొజ్జమ్మ

**కర్నూలు బ్యూరో నవంబర్ 29 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్గా కప్పట్రాళ్ల బొజ్జమ్మను ఎంపిక చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే శుక్రవారం







ఉదయం 10 గంటలకు ఆమె విజయవాడలోని బీసీ భవన్ కార్యాలయం నందు అధికారికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలను చేపట్టారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా మార్చాలంటే అది కచ్చితంగా తెలుగుదేశం పార్టీ అధినేత ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని అన్నారు. అలాగే వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గా తనను గుర్తించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్, మరియు మంత్రి నారా లోకేష్ కు ఇతర మంత్రులు నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మండలం మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు మరియు వారి కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో మానవతా విలువలు
# అవగాహనా కార్యక్రమం


**గోరంట్ల నవంబర్ 29 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో గల శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్స్ విజయలక్ష్మి భక్తవత్సలం ల అధ్యక్షతన బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం



రాజయోగిని బ్రహ్మ కుమారి వీణ ముఖ్య అతిథిగా విచ్చేసి మానవీయ మరియు నైతిక విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ విద్యార్థి దశ నందు ఏకాగ్రత క్రమశిక్షణ, సమయపాలన, ఆదర్శ భావాలు, నైతిక విలువలు, తల్లిదండ్రులు, గురువులు, పెద్దల పట్ల గౌరవాభిమానాలు పెంపొందించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవడానికి ప్రణాళికా బద్ధంగా విద్యను అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల ఓం శాంతి బ్రాహ్మకుమారి రజనీ సిస్టర్, బలరాం గుప్తా, శ్రీనివాసులు, బ్రహ్మ కుమారి సిస్టర్స్, కళాశాల అధ్యాపకులు ఆజాద్, కవిత, నంద గోపాల్, రామ్మోహన్ రెడ్డి, లక్ష్మి, అర్షియ, సుహాసిని మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాస మహా దివ్యాలింగార్చన కార్యక్రమంలో పాల్గొన్న
# స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి

**పెదపూడి నవంబర్ 29 సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం పెదపూడి గ్రామంలో హనుమాన్ దళ్ వారిచే కార్తీక మాసం సందర్భంగా నెల




రోజులపాటు మహా దివ్య లింగార్చన కార్యక్రమం జరుగుతున్న విషయం విధితమే అయితే శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహా దివ్య లింగార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు హనుమాన్ దళ్ సభ్యులు ఎమ్మెల్యే అని ఘనంగా ఆహ్వానించారు అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యేని హనుమాన్ దళ్ సభ్యులు ఘనంగా సత్కరించాగా తదుపరి నెల రోజుల నుండి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తులకు ఏ విధమైన అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేసిన హనుమాన్ దళ్ సభ్యులను ఎమ్మెల్యే కూడా ఘనంగా సత్కరించారు ఈకార్యక్రమంలో పెదపూడి మండలం ఎన్డిఏ నాయకులు, పెదపూడి గ్రామ ఎన్డిఏ నాయకులు, కార్యకర్తలు మరియు హనుమాన్ దళ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ నేతలు

**దైవ, ప్రజల ఆశీర్వాదాలు జగన్ పై ఎప్పుడు ఉన్నాయి : మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 29 సూర్య న్యూస్** ఉరవకొండ పట్టణంలోశుక్రవారం వార్డు మెంబర్ ఓబులమ్మ ఓబులేసు దంపతుల కుమార్తె వివాహానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, చిప్పగిరి ఎంపీపీ దంపతులు దేగులపాడు జూటూరు హేమలత మారయ్యలు హాజరై నూతన వధూవరులను చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఉరవకొండలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి దైవ ఆశీర్వాదం ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉన్నాయని పేర్కొన్నారు. ఆశీర్వాదాలు ముందు ఎవరు జగన్మోహన్ రెడ్డిని ఏమీ చేయలేరని పేర్కొన్నారు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజల కోసం పోరాటాలైన చేసి పనిచేస్తామన్నారు. ప్రతి గ్రామ గ్రామం తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. త్వరలో జరగబోయే సాగు నీటి ఎన్నికల్లో రైతుల కోసం పనిచేసే వారికి పట్టం కట్టాలని రైతన్నలను కోరుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## మానసిక వికలాంగుల...
# కుటుంబానికి భరోసా



**పులివెందుల నవంబర్ 29సూర్య న్యూస్** పులివెందుల పట్టణం రోటరీ పురం లోని నిరుపేద కుటుంబానికి చెందిన రామాంజనేయులు, అన్నపూర్ణ ల ఇద్దరు బిడ్డలు మానసిక వికలాంగులు కావడం తో దిక్కు తోచని స్థితి లో ఉన్నారు. పిల్లలను చూసుకొంటూ కుటుంబ పోషణ భారంగా ఉందని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలూరు శ్రీనివాస్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి లు కుటుంబ సభ్యులను పరామర్శించి పూర్తి స్థాయి పెన్షన్ వచ్చేలా అధికారులతో మాట్లాడి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, నేత్ర సేకరణ టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయ హుండీ లెక్కింపు

**హిందూపురం నవంబర్ 29 సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆలయం లోశుక్రవారం ఉదయం 11:00



గంటలకు లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమనందన్ ,ఆలయ ఇన్స్పెక్టర్ నరసింహ సింగ్ మరియు ఈఓ నరసింహ మూర్తి, సర్పంచ్ ఆదినారాయణ, ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ప్రజలు సమక్షంలో సంప్రదాయ పద్ధతి లో ఆలయ గర్భగుడి హుండీ తెరచి హుండీ లెక్కింపు కొనసాగించారు. ఈ లెక్కింపులో ఆలయంలోని హుండీ మొత్తం ఎన్నడూ లేని విధంగా కానివినీ ఎరుగని రీతిలో ఘరిష్టంగా 7,71,527రూపాయలు ఆదాయం రావడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్, ఈఓ , ఆలయ సిబ్బంది, చైర్మన్ రమనందన్ మిత్రమండలి, తదితరులు పాల్గొన్నారు.

## సి పి ఎం జిల్లా మహా సభలు
# విజయవంతం చేయండి

**విరివిగా విరాళాలు సేకరణ**


**పాడేరు నవంబర్ 29సూర్య న్యూస్:** గిరిజన సమగ్ర వృద్దె లక్ష్యంగా డిసెంబర్ 4, 5,తేదీలలో జిల్లా కేంద్రంలో సి పి ఎం పార్టీ జిల్లా మొదటి మహాసభలను జయప్రదం




చేయాలని, సిపిఎం రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు, కె. సురేంద్ర కోరారు, శుక్రవారం పాడేరు పట్టణంలో మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలో విరివిగా తిరుగుతూ విరాళాలు సేకరించి అందర్నీ అభ్యర్థించారు, మీడియాతో మాట్లాడుతూ....వెనుకబడిన జిల్లా, గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు, ప్రభుత్వాల విధానాల వల్లగిరిజన ప్రాంతం అభివృద్ధి చెందవలసిన అంత చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఒకవైపున 1/70 చట్టం అంతరించుకు పోతుందని,మరోవైపున గిరిజనులకు చెందాల్సిన 100% ఉద్యోగాలు కాలగర్భంలో కలిసిపోయిందని,అమలు చేయవలసిన ప్రభుత్వాలు గిరిజనేతరులకు చుట్టాలుగా మారాయని విమర్శించారు, గిరిజన ప్రాంతంలో అంతర పంటగా ఉన్న కాఫీ సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పుతూనే గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం, ఐటిడిఏ విఫలమవుతుందని ఆరోపించారు, అరుకు పాడేరు చింతపల్లి ప్రధానమైన కేంద్రాలలో గిరిజనులు పండిస్తున్నకాఫీ, మిరియాలు, మొక్కజొన్న,పసుపు, లాంటి పంటలకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి గిరిజన నిరుద్యోగ యువత యువకులకు ఉపాధి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందనిఅన్నారు,అన్ని గ్రామాలకు, విద్య వైద్యం తో పాటు,రోడ్లు,,కరెంటు మంచినీరు, అంగన్వాడి కేంద్రాలు,రైతుల పంట పొలాలకు, చెక్ డాం లు చేస్తేనే ఎంతోకొంత అభివృద్ధి సాధ్యమవుతుందని, దీంతోపాటు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులకు పనిముట్లు పరికరాలు అందించవలసిన బాధ్యత ఉందని అన్నారు, సంతాలలో జరుగుతున్న మోసాలకు గిరిజనులు బలవుతున్నారని అరికట్ట వలసిన అధికారులు ఆ దిశగా ఆలోచన చేయటం లేదని అన్నారు, డిసెంబర్ 4 5 జరుగుతున్న సిపిఎం ప్రధమ మహాసభకు ప్రజలందరూ సహకరించాలని కోరారు,నాలుగో 4 తేదీన పాడేరు పట్టణంలో 11 గంటలకు జరిగే బహిరంగ సభకు,సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వి .శ్రీనివాసరావు హాజరవుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు,బోనంగి చిన్నయ్య పడాల్,మండల కార్యదర్శి, సుందర్ రావు, లక్కు, చిట్టిబాబుతదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు...
# అవగాహనా కార్యక్రమం

**మచిలీపట్నం నవంబర్ 29 సూర్య న్యూస్ :** మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాసా వెంకటేశ్వరరావు ఎస్ఆర్ ప్రైమరీ స్కూల్ మరియు జైహింద్ స్కూల్ నందు విద్యార్థులకు





అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ మారుతున్న సమాజానికి తగినంత వేగంగా జ్ఞానం పెంచుకోవాలని, ఈ పోటీ ప్రపంచంలో కొంచం అజాగ్రత్తగా ఉన్నా మనం వెనుకబడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉన్నతమైన లక్ష్యాల సాధన కొరకు ఈ వయస్సు నుండే కృషితో చదువులో పురోగతి సాధించి, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టి మంచి పేరు తీసుకురావాలని హితవు పలికారు. అదేవిధంగా విద్యార్థులకు క్రింది అంశాలపై అవగాహన కల్పించారు:గుడ్ టచ్ %డ% బ్యాడ్ టచ్ గురించి అవగాహన,సైబర్ నేరాలు మరియు వాటిని నివారించే మార్గాలు,బాల్య వివాహాలుపై చట్టాలు మరియు వాటి దుష్ప్రభావాలు,అత్యవసర సేవల కోసం డయల్ 100 మరియు డయల్ 112 ఉపయోగం, గంజాయి లాంటి మత్తు పదార్థాల వినియోగం వలన జరిగే అనార్థాలు. ఈ కార్యక్రమం లో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు శక్తి టీమ్స్ పాల్గొన్నాయి.

# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు







**ప్యాపిలి నవంబర్ 29సూర్య న్యూస్** నిర్మలమైన భక్తియే ముక్తికి త్రోవ అని, అటువంటి నిర్మలమైన భక్తిని అలవరచుకోవాలంటే సత్పురుషుల సాంగత్యం అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ప్యాపిలి లోని శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీఈశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోమాతతో, చిన్నారులతో శ్రీ వేంకటేశ్వర స్వామి వేషధారణతో పురవీధుల గుండా అత్యంత కోలాహలంగా శోభాయాత్ర నిర్వహించారు. ఇందులో శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు ప్రదర్శించిన కోలాటాలు, ఘోష్, ఆనక్ , శంఖు వాయిద్యాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మూడు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం భగవద్గీతలపై రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తొగట సురేశ్ బాబు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ దేవి దయానంద సింగ్, ఆలయ కమిటీ నిర్వాహకులు కంచి నరేశ్, రాం ప్రతాప్, సరస్వతి విద్యాపీఠం కోశాధికారి యం. రామాంజనేయులు, వాల్మీకి సంఘం నాయకులు బంగి నాగరాజు, శరశ్చంద్ర నాథ్ సింగ్, రవీంద్ర నాథ్ సింగ్, వి. అశోక్ కుమార్, కె.లక్ష్మీ రంగయ్య, శిషుమందిర్ ప్రధాన ఆచార్యులు డి. రామాంజనేయులు, సహ ప్రధానాచార్యులు యం.వాసు, ఆచార్యులు శ్రీనివాసులు, రమణయ్య, పార్వతి, సరిత, చెక్కభజన, కోలాటం భజన గురువు డి.టి.నాగేంద్రతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మీకోసంకు 86 అర్జీలు

**పాడేరు నవంబరు 29సూర్య న్యూస్:** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 86 అర్జీలు అందాయి. జిల్లా




కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ. పద్మలత తో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖాధికారులకు అందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదు పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేసారు. పెదబయలు మండలం ఉక్కుర్బ గ్రామం నుండి చిన ఉక్కుర్బ గ్రామానికి సిసి రోడ్డు నిర్మించాలని పి. ఈశ్వరరాజు వినతి పత్రం సమర్పించారు. పాడేరు మండలం సలుగు పంచాయతీ ఈదులపాలెం గ్రామస్తులు వంతాల లావణ్య, వి. ప్రసాదు, పి.అప్పారావు తదితరులు అటవీ హక్కు పత్రాలు మంజూరు కోసం దరఖాస్తు చేసారు. జి.మాడుగుల మండలం పెదలోచలి పంచాయతీ బొడ్డపుట్టు గ్రామానికి రోడ్డు నిర్మించాలని పి. సింహచలం పి. అప్పారావు, ఎం. బాబూరావు తదితరులు వినతిపత్రం సమర్పించారు. అరకు వ్యాలీ మండలం చొంపి పంచాయతీ జంక్షన్ నుండి వర్ర గామం వరకు 22 కిలో మీటర్లు తారు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్ జన్ని కాంతమ్మ వార్డు మెంబరు కె.నిర్మల వినతిపత్రంలో పేర్కొన్నారు. అరకు వ్యాలీ మండలం సిరగాం పంచాయతీ లంతపాడు, తెంగడ వలస గ్రామాల పరిధిలో ఉన్న వాటర్ ఫాల్స్ ను అభివృద్ధి చేయాలని వార్డు మెంబరు కె.రాము నాయుడు, జె. చిరంజీవి కోరారు. జి.కె. వీధి మండలం రింతాడ పంచాయతీ గుర్రాల గొంది గ్రామానికి రోడ్డు మంజూరు చేసారని ఫారెస్టు అనుమతులు లేక పనులు నిలిచి పోయాయని ఫారెస్టు అనుమతులు మంజూరు చేసి రోడ్డు పనులు ప్రారంభించాలని ఉప సర్పంచ్ ఎం. సోమేష్ కుమార్ వినతి పత్రం అందజేసారు. చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయతీ ఊబల గరువు గ్రామానికి ఉపాధి హామీ పథకంలో రోడ్డు మంజూరు చేసారని సంబంధిత కాంట్రాక్టరు పనులు చేపట్టడం లేదని గ్రామస్తుడు పాంగి శివ ఫిర్యాదు చేసారు. ఈ కార్య క్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, జిల్లా పంచాయితీ అధికారి బి. లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణు గోపాల్, జి. డేవిడ్, పాడేరు తాహాశీల్దార్ వి. త్రినాధరావు నాయుడు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ...
# ప్రజలకు చేసే సేవలు ఎనలేనివి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం నవంబర్ 29 సూర్య న్యూస్** మానవతా స్వచ్ఛంద సంస్థ చేసే సేవలు ఎనలేనివని, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. శుక్రవారం కృష్ణా విశ్వవిద్యాలయం లో నిర్వహించిన సమావేశంలో బుడమేరు వరద బాధితులకు సేవలందించిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మచిలీపట్నం సభ్యులకు కలెక్టర్, బాలాజీ, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, శ్రీరామ్ లకు సేవా ప్రశంసా పత్రాలు అందజేసారు. వరద బాధితులకు వివిధ రూపాలలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అందించిన సేవలకు గుర్తింపుగా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సేవా ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, శ్రీరామ్, ఫణి కుమార్ల నుఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

## క్రిస్మస్ పండగను పురస్కరించుకొని
# పేద మహిళలకు చీరలు పంపిణీ

**దుత్తలూరు నవంబర్ 29 సూర్య న్యూస్ :** మండలంలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం చెల్లాయి పాలెం గ్రామంలో గిరిజనులకు పాస్టర్



జాషువా డానియల్, పాస్టర్ ఇస్సాకు గారి ఆధ్వర్యంలో క్రిస్మస్ పండగను పురస్కరించుకొని, దైవజనులు వారి ఆలోచనలు మేరకు ఈఎంసీ ఫౌండేషన్ ద్వారా పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే 2025వ సంవత్సరపు క్యాలెండర్స్ కూడా పాస్టర్ జాషువా డానియల్, పాస్టర్ ఇస్సాకు, పి ఎడ్వర్డ్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, ఈ ఫౌండేషన్ ద్వారా పేదవారిని వారి అవసరతలను గుర్తించి వారికి ఆ దేవుని దయ వలన సహాయ సహకారాలు మా వంతు మేము అందజేస్తున్నామని అన్నారు . ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద మహిళలకు ఆయా ప్రాంతాల్లో చీరలు పంపిణీ చేస్తూ ఉన్నామని తెలియజేశారు.

# సిరులతల్లికి వేడుకగా స్నపనతిరుమంజనం

## ప్రత్యేక ఆకర్షణగా నేమలి ఈకల మాల, తాయర గింజలు, నెల్లికాయ మాలలు

## భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్న పుష్పాలంకరణ









**తిరుపతి నవంబరు 29సూర్య న్యూస్ :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం అమ్మవారికి స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. మధ్యాహ్నం 12.30 నుండి 2.30 గంటల వరకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో ప్రత్యేకంగా ఫల పుష్పాలతో రూపొందించిన మండపంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా ఈ వేడుక వైభవంగా జరిగింది. కంకణభట్టర్ శ్రీ శ్రీనివాస ఆచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర చామర, వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. శంఖధార, చక్ర ధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను నిర్వహించారు.

**ఏడు రకాల మాలలు:-**

ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీప్రశ్నసంహిత మంత్రాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒకో క్రతువులో ఒక మాల వంతున ఏడు రకాల మాలలను అమ్మవారికి అలంకరించారు. నేమలి ఈకల మాల, తాయర గింజలు, ఫైనాపిల్, రోజ్ పెటల్స్, నెల్లికాయ, తులసి, రంగురాళ్లతో కూడిన రోజామాలలు అమ్మవారికి అలంకరించారు.

**ఆకట్టుకున్న ఫల పుష్ప మండపం:-**

స్నపనతిరుమంజనం నిర్వహించే శ్రీ కృష్ణముఖ మండపాన్ని వివిధ రకాల సాంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్, అపురూపమైన పుష్పాలు, రెడ్, గ్రీన్ యాపిల్, మొక్కజొన్న, జామ, ఆరంజ్ తదితర ఫలాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ మండపాన్ని 20 మంది టీటీడీ గార్డెన్ సిబ్బంది రెండు రోజుల పాటు శ్రమించి అలంకరించారు.

**భక్తులను విశేషంగా ఆకట్టుకున్న పుష్పాలంకరణ:-**

శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలోని ధ్వజమండపం, గర్భాలయం, శ్రీకృష్ణస్వామివారి ఆలయం, శ్రీ సుందరరాజ స్వామివారి ఆలయం, వాహనమండపం, ఆస్థానమండపం టీటీడీ గార్డెన్ విభాగం ఆధ్వర్యంలో వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. గార్డన్ డెప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాదాపు 70 మంది సిబ్బంది మూడు రోజుల పాటు శ్రమించి సుందరంగా అలంకరించారు.

సూర్య
శనివారం 30 నవంబర్, 2024

### ముడా ప్రణాళికతో జిల్లా అభివృద్ధిలో
# భాగస్వామ్యం అవుతాం

: ముడా చైర్మన్ మట్టా

**మచిలీపట్నం నవంబరు 29సూర్య న్యూస్** స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో మచిలీపట్నం అభివృద్ధికి ఒక ఉమ్మడి ప్రణాళికను తయారు చేసుకుని ఈ



ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ అన్నారు.శుక్రవారం మధ్యాహ్నం స్థానిక వరలక్ష్మి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గల మచిలీపట్నం అర్బన్ డవలప్మెంట్ అథారిటీ (ముడా) కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన మచిలీపట్నం అర్బ న్ డెవలప్మెంట్ అథారిటీకి చైర్మన్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.ఎంతో బాధ్యతతో అప్పజెప్పిన ఈ పదవిని సక్రమంగా నిర్వర్తించి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణం కొన్ని దశాబ్దాల కల అని, రాష్ట్ర రాజధానికి అత్యంత సమీపంలో ఉన్న ఈ పోర్టును పూర్తి చేయడం ద్వారా రాష్ట్రంలో అత్యంత కీలకం కానున్నదని తెలిపారు.రాష్ట్రం ముఖ్యమంత్రి ఆశయం మేరకు ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తనకు ఈ పదవిని కట్టబెట్టారని, అందుకు అనుగుణంగా స్థానిక శాసనసభ్యులు, మంత్రుల సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్నారు.కేవలం మచిలీపట్నం పరిసర ప్రాంతాలు మాత్రమే కాకుండా ముడా పరిధిలో ఉన్న నాలుగు నియోజకవర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి రానున్న కాలంలో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ముడా పరిధిలోని భూములు, ఆస్తులు, అప్పులపై ప్రజలకు ఎల్లప్పుడూ జవాబుదారీగా ఉంటామని, అదేవిధంగా అనేక విషయాలలో ముడా ఆస్తులను కాపాడే విధంగా బాధ్యతగా వ్యవహరిస్తామన్నారు. ముడా పరిధిలో జరిగే అక్రమ లేఔట్లు, మట్టితోలకాలు వంటి అవకతవకలపై అధికారులతో చర్చించి అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజల అవసరార్థం ముడా కార్యాలయ తలుపులు 24 గంటలూ తెరిచే ఉంటాయని, ఎలాంటి జాప్యం లేకుండా వారికి తక్షణ ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రాంత అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని, దీనిపై ఇప్పటికే కేంద్ర మంత్రిత్వ శాఖల అధికారులతో చర్చించామని, వారు అందుకు సానుకూలంగా స్పందించారని ఆయన వివరించారు. స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, ముడా వైస్ ఛాన్సర్ జాయింట్ కలెక్టర్ల సహకారంతో అభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాలను కూలంకషంగా చర్చించి కేంద్రం నుంచి ఎక్కువ మొత్తంలో నిధులను తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేలా ముడా పని చేస్తుందని అన్నారు.ఈ గురుతర బాధ్యతలో మీడియా భాగస్వామ్యం కావాలని, ఉన్న సమస్యలు, లోపాలను ఎత్తిచూపడం ద్వారా వాటిని సరి చేసుకుంటామన్నారు. మీడియా కళ్ళు, చెవులుగా వ్యవహరించి ముడా చైర్మన్, అధికారులకు సహకారం అందించాలని విలేకరులను కోరారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్స్ పంపిణీ

**జగ్గయ్యపేట నవంబర్29 సూర్యన్యూస్** నియోజక వర్గంలోని పెనుగంచిప్రోలు శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం పెనుగంచిప్రోలు పిహెచ్సి డాక్టర్ ఇందిరా చేతుల మీదగా



పిల్లలకు నాసా కిట్స్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ ఇందిర మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో విజ్ఞాన శాస్త్రం ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు, విద్యార్థి జీవితం చాలా ప్రాధాన్యత అయినది అలాగే విజ్ఞానాన్ని కూడా జోడిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, విద్యార్థినీ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు,ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటం హర్షించదగ్గ విషయమని తెలిపారు,ప్రతి విద్యార్థి కూడా వినూత్నంగా ఆలోచించి ప్రాజెక్టులు తయారు చేయాలని విద్యార్థులకు తెలిపారు,ఈ కార్యక్రమంలో డీన్ కౌసల్య,,నాసా ఇన్చార్జి శిరీష, సి బ్యాచ్ ఇంచార్జ్ నాగుల మీరా పాల్గొన్నారు.

### మెగా జాబ్ మేళాను సందర్శించిన
# ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట నవంబర్ 29 సూర్యన్యూస్** పట్టణంలోని ముక్త్యాల రోడ్డులో వున్న లైఫ్ సైన్స్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ స్పీడాఫ్



ఆధ్వర్యంలో శుక్రవారం మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ జాబ్ మేళా కార్యక్రమంలో మెడ్ ప్లస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల వారు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, విద్యార్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని,వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, రాజు, తులసి మరియు మెడ్ ప్లస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**రుద్రవరం నవంబర్ 29 సూర్య న్యూస్** బాల్యవివాహా లను చేయడం, ప్రోత్సహించడం చట్టారీత్యా నేరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని



బెస్త కాలనీలోని ఏడవ అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక దురాచారం ,నేరము, బాల్య వివాహాలు బాలికల విద్యా, రక్షణ ,ఆరోగ్యం, వారి అభివృద్ధికి ఆటంకాలని అన్నారు. వారి కళల సహకారానికి బాల్యవివాహాలు ఎంతో ఆటంకం అన్నారు. బాల్య వివాహాలను నిరోధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె అన్నారు. బాల్య వివాహాలు ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందన్నారు. ఎవరైనా బాల్యవివాహాలను చేస్తున్నారని తెలిసిన వెంటనే పది తొంబై ఎనిమిది కి సమాచారాన్ని అందించాలని ఆమె అన్నారు. సంబంధిత అధికారులకు సమాచారాన్ని ఈ సమాచారాన్ని తెలియజేయాలన్నారు. బాల్య వివాహాలు చేయబోమని ప్రోత్సహించబోమని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్యకర్త సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జసిసి, కాఫీ గోడౌన్లు తనిఖీ

**కాఫీ కొనుగోలు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి...రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు నవంబర్ 29సూర్య న్యూస్:** పాడేరు జిల్లా కేంద్రంలో ఉన్న జిసిసి గోడౌన్లు, ఎంఎల్ఎస్, డిఆర్ఎస్ గోడౌన్, కాఫీ



గోడౌన్ లను రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్ తనిఖీ చేశారు. జీసిసి సిబ్బందితో సమావేశం అయి సమస్యలను, జిసిసి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిసిసి చైర్మన్ మాట్లాడుతూ... జిసిసి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాఫీ కొనుగోలు పై ప్రత్యేక దృష్టి సారించాలని ,నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు .జీసీసీని ప్రక్షాళన చేస్తానని, కాఫీ కొనుగోలు చేసే ప్రాంతాల్లో



ఆకస్మిక తనిఖీలు చేస్తామని అన్నారు .అల్లూరి జిల్లా కాఫీ అత్యంత పేరు గాంచిందని, కాఫీ కొనుగోలు చెయ్యడంలో డీఎం ,మేనేజర్లు కీలక పాత్ర పోషించాలని, ఎవరైనా విధులకు గైరు హాజరు అయితే వారిపై చర్యలు తప్పవని, 1500 నుండి 2000 మెట్రిక్ టన్నుల కాఫీ కొనుగోలు దిశగా ప్రతి ఒక్కరూ పని చెయ్యాలని అన్నారు .జీసీసీపై రైతులకు నమ్మకము కలిగేవిధంగా ఆ దిశగా ప్రతి ఒక్కరూ పని చెయ్యాలని



అధికారులను సూచించారు.ఈ కార్యక్రమానికి చైర్మన్ తోపాటు జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, జిసిసి మేనేజర్ వెంకటేష్, టిడిపి నాయకులు కుడి రామానాయుడు, టిడిపి డివిజన్ నాయకులూ సర్పంచ్ పండురంగస్వామి , ద్రౌపతి, కళ, లైకోన్, మురళి, జగదీష్, రాజేంద్ర, జిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

### కార్తీకమాస వన సమారాధనలో
# పాల్గొన్న చిర్ల జగ్గిరెడ్డి



**ఆత్రేయపురం నవంబర్ 29సూర్య న్యూస్ :** లోల్ల లాకుల వద్ద శుక్రవారం ఆత్రేయపురం మండల వైయస్ఆర్సీపీ నాయకులు, కార్య కర్తలు, అందరూ కలిసి ఏర్పాటుచేసిన కార్తీకమాస వన సమారాధనలో ముఖ్య అతిథిగా వైయస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యేచిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఆయనకు మండల నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు..ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి బోనం సాయిబాబు, కప్పల శ్రీధర్, మండల ఎంపిపి కుండా అన్నపూర్ణ, కర్రి నాగిరెడ్డి, నార్కెడిమిల్లి సర్పంచ్ పాల నాగేశ్వరరావు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశ్రామలు ఏర్పాటుకు కృషి చేయాలి

**స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు బి ఎం. నాదల్**



**రాయదుర్గం నవంబర్ 29 సూర్య న్యూస్** పరిసరాల మండల ప్రాంతాల్లో విద్యుత్ గాలిమర్లు, గ్రీన్ ఎనర్జీ, ఉంతకల్లు రిజర్వాయర్ నీటితో ఓబులాపురం గనుల ద్వారా ఇనుప గనులతో భారీ మెగా ప్రైవేట్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు చొరవ చూపాలని అని అన్నారు. స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు బి ఎం నాదల్ ముఖ్యమంత్రి చంద్రబాబు బొమ్మన హాల్ మండలంలోని శనివారం పర్యటన సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గంలో అభివృద్ధి విషయం పై ఎమ్మెల్యే, నాయకులు, చర్చించాలని తెలిపారు. రాయదుర్గం నుండి బళ్ళారి బైపాస్ ఏర్పాటు బళ్లారి వరకు హైవే నిర్మాణం, వాటిపై రాష్ట్ర నూతన రోడ్ల పాలసీ ద్వారా నిర్మాణం చేపట్టాలి అని తెలిపారు. అనకాపల్లిలో ఏర్పాటు అవుతున్న నిపాన్ స్టీల్, మీటల్ స్టీల్ వంటి పారిశ్రమలు నియోజకవర్గంలో కూడా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి మెకానిజం పెంచి భారీ యువతకు ఉద్యోగాలు ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో చర్చించి పారిశ్రమలు ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా రాయదుర్గం స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు నాదల్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలపై చర్యలు తీసుకుంటాం

**గుర్తింపు పొందిన జర్నలిస్ట్ యూనియన్ నేతల సమావేశంలో మంత్రి పార్థ సారథి**



**విజయవాడ నవంబర్ 29 సూర్య న్యూస్ :** రాష్ట్రంలోని జర్నలిస్తులకు అవసరమైన అన్ని సంక్షేమకార్యక్రమాలు తీసుకుంటామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.అమరావతి సచివాలయం లోని మీటింగ్ హాల్ లో గుర్తింపుపొందిన జర్నలిస్ట్ సంఘాల నాయకుల సమావేశంలో పార్థ సారథి మాట్లాడుతూ జర్నలిస్తుల భీమా 10 లక్షలకు పెంచే యోచన తో పాటు అక్రీడిటేషనల ప్రక్రియ పూర్తీ అవ్వగానే ఇళ్ల స్థలాలవిషయం పరిష్కారం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రత్యేక శ్రద్ధతో ఉన్నట్లు చెప్పారు. సమాచార డిరెక్టర్ హిమాన్ష్ శుక్ల కూడా పాల్గొన్నారు.

### జాతీయ రహదారిపై ఆరబోసిన ధాన్యాన్ని
# పరిశీలించిన సిపిఎం బృందం


**చల్లపల్లి నవంబర్ 28సూర్య న్యూస్** 216%ఖ% జాతీయ రహదారిపై ఆరబోసిన ధాన్యాన్ని సిపిఎం బృందం శుక్రవారం పరిశీలించింది ఈ సందర్భంగా సిపిఎం నాయకులు



మాట్లాడుతూ కేంద్రాల ద్వారా రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించి నప్పటికీ ధాన్యం కొనుగోలు చేసే నాధుడే లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతు న్నట్లు తెలిపారు ఒక ప్రక్కన వాతావరణంలో మార్పులు సంభవిస్తూ ఉండడంతో రైతులు ఆందోళన చెంది యంత్రాల సహాయంతో కోతలు కోసి ధాన్యాన్ని జాతీయ రహదారిపై ఆరబెట్టి అధికారుల చుట్టూ ఎదురుచూస్తున్నట్లు తెలిపారు కానీ ధాన్యం కొనుగోలు చేయడానికి ఎవరూ రాక జాప్యం జరుగుతూ ఉండడంతో రోడ్లపై రాశులు పోసి అక్కడే రాత్రులు పగలు ఉంటూ ఎదురు చూస్తున్నారని తెలిపారు ప్రభుత్వం రైతులను ఆదుకునే చర్యలు చేపట్టి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు.

## వీరాపురంలో జన సురక్ష కార్యక్రమం

**చిలమత్తూరు నవంబర్ 29సూర్య న్యూస్** మండల పరిధిలో ని వీరాపురం గ్రామపంచాయతీ, వీరాపురం గ్రామ ప్రజలకు కెనరా బ్యాంక్ మేనేజర్ షేక్ సాజిద్, ఫీల్డ్ ఆఫీసర్ మహేష్ ఆర్



బి. ఐ సీ.యఫ్.యల్.కౌన్సిలర్ బి.హరికృష్ణ బ్యాంకు బీసీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజలకు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన. సంవత్సరానికి ప్రీమియం 20 రూపాయలు 18 నుండి 70 వయసు గలవారు నమోదు చేసుకుంటే రెండు లక్షల రూపాయల వరకు ప్రమాదవశాత్తు మరణించిన ఎడల బీమా పొందవచ్చు అలాగే ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయ్యి అంగి వైకల్యం కలిగి ఉంటే లక్షల రూపాయల వరకు భీమ పొందవచ్చు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన సంవత్సరానికి ప్రీమియం 436 రూపాయలు చెల్లిస్తే సాధారణ మరణం బీమా రెండు లక్షల రూపాయల వరకు పొందవచ్చు 18 నుండి 50 లోపల గల వయసు వారు నమోదు చేసుకోవచ్చు. సి. యఫ్. ఎల్.కౌన్సిలర్ బి.హరికృష్ణ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలకు ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది.అలాగే బ్యాంకు మేనేజర్ గారు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ స్కీమ్స్ ను సద్వినియోగం చేసుకోవాలని పొదుపు సంఘాలు సక్రమంగా నడుపుకోవాలని మహిళా సంఘ సభ్యులకు సూచించడం జరిగినది.

## ర్యాలీ కేశవ స్వామికి భక్తులు విరాళం




**ఆత్రేయపురం నవంబర్ 29సూర్య న్యూస్** :ర్యాలీ శ్రీ జగన్మోహని ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషరూపం వెనకాల స్త్రీ రూపం కలిగి ఎప్పుడు నిత్యం కాలమధ్య నీరు ప్రవహిస్తూ స్వయంభుగా వెలసిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామికి జి.కొండూరు మండలం, చిన్న నందిగామ గ్రామనికి చెందిన వల్లూరు నీహార్ వారి సతీమణి నవ్యశ్రీ దంపతులు స్వామి వారిని దర్శించుకొని అన్నదాన పధకమునకు రూ.5,000 రూపాయలు ఆలయ అధికారుల కు అందజేశారు. దాతలకు ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# మహానందిశ్వర స్వామికి ఘనంగా లక్ష బిల్వార్చన







**మహానంది నవంబర్ 29 సూర్య న్యూస్**

మహానంది క్షేత్రంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈఓ నల్లగాలువ, శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ,శాంతారామ్ బట్, హనుమంతు శర్మ, ఆంజనేయ శర్మ,ఋత్వికులు, ఉదయం మహానందీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలు రామకృష్ణారెడ్డి, విజయకుమారి దంపతులతో పాటు,వంశీదర రెడ్డి, హేమంత రెడ్డి, ప్రగతి ,లు ఆశీనులుకాగా గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంతో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మాకు భద్రత కల్పించండి

**కొడవలూరు నవంబర్ 29 సూర్య న్యూస్** మండలం లో టపతోపు వద్దగల రైల్వే అండర్ బ్రిడ్జి నందు జరిగిన హాసిని హత్య కేసు కు సంబంధించి కొడవలూరు పోలీస్ స్టేషన్ వద్ద



తమకు న్యాయం జరగాలని పోలీసు వారిని కోరుతూ పార్లపల్లి కి చెందిన మయూరమ్మ ఆధ్వర్యంలో దాదాపు 80 మంది వరకు హిజ్రాలు కొడవలూరు పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు, వారి యొక్క వినతి పత్రాన్ని స్టేషన్లో సమర్పించారు. హిజ్రా మయూరమ్మ మాట్లాడుతూ మా నాయకురాలు హాసిని మమ్మల్ని చెడు మార్గంలోకి పోనివ్వకుండా మాకంటూ ఒక జీవనశైలిని ఏర్పాటు చేసిందని, ఏదైనా కోపతాపాలు ఉంటే కొట్టో తిటో చేయాలి గాని, మానవతా విలువలను మరిచి అన్యాయంగా కత్తులతో దాడి చేయడం మేము సహించబోమని మాకు రక్షణ కల్పించాలని , నేరస్తులను వెంటనే శిక్షించాలని శాంతి భద్రతల దృష్ట్యా మాకు కూడా రక్షణ లేదంటూ విన్నపించుకున్నారు.

## పెద్ద నెలటూరు హై స్కూల్ ను
# సందర్శించిన డి.ఎస్.పి

**గోనెగండ్ల నవంబర్ 29 సూర్య న్యూస్** మండల పరిధిలోని పెదనెల టూరు గ్రామంలో హై స్కూల్ ను శుక్రవారం ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్ర బాబు, గోనెగండ్ల సీఐ ఏ



గంగాధర్ సందర్శించారు. అనంతరం డిఎస్పి విద్యార్థులకు ఉద్దేశించి ప్రసంగించారు. మీ పనులు స్వతహాగా మీరే చేసుకోవాలని, ఎవరి మీద ఆధారపడకుండా ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి మాటను గ్రహించి మంచిగా అలవర్చుకోవాలని ఉపాధ్యాయ పట్ల తల్లిదండ్రుల పట్ల సభ్యత కలిగి ఉండాలని మీరు ప్రత్యే గుర్తింపు సంపాదించుకోవాలని అందుకోసం నిరంతరం కష్టపడాలన్నారు మంచి కలలు కానీ వాటి సహజం ద్వారా మీరు చేసే పని ఇష్టంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కలగర గ్రామంలో ముమ్మురంగ సాగుతున్న
# దాన్యం కొనుగోలు

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 29 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం కలగర గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ముమ్మరంగా సాగుతున్న దాన్యం కొనుగోలు






ఇప్పటివరకు 1250 టన్నులు కొనుగోలు చేశామని ఇంకా 150 టన్నులు రెడీగా ఉందని సకాలంలో రైతులకు డబ్బులు పడుతున్నాయని ఎటువంటి ఇబ్బంది లేదని హార్టికల్చర్ ఫీల్డ్ అసిస్టెంట్ రామారావు తెలిపారు ఫెంగల్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వరి సాగు చేసిన రైతులు వరికోతలను వాయిదా వేసుకోవాలని హార్టికల్చర్ ఫీల్డ్ అసిస్టెంట్ రామారావు తెలియజేసారు. కలగర పంచాయతీ పరిధిలోని కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం రాశులను రైతులు అప్రమత్తంగా ఉండాలని పట్టాలతో కప్పుకొని ధాన్యము భద్రపరచుకోవాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు కేంద్రాలకు తరలించే ఏర్పాటు చేస్తానని సిపిసి సిబ్బందులను అందుబాటులోనే ఉంటారని రైతులకు తెలియజేశారు. రైతు సేవ కేంద్రం వద్ద గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేసారు.

## ఎస్ఆర్ఐటి విద్యార్థుల...
# ఉద్యోగ జాతర

**టిసిఎస్ కంపెనీలో 138 మందికి ఉద్యోగాలు**

**బుక్కరాయసముద్రం నవంబర్ 29 సూర్య న్యూస్** బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం నందు ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(



అటానమస్) ఇంజనీరింగ్ కళాశాలలోని 2025 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ కు చెందిన 138 మంది విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ టీసీఎస్ లో ఉద్యోగ అవకాశాలు పొందినట్లు కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. 138 మందిలో ఇద్దరికి ప్రైమ్ ఆఫర్ తో ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.9 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు వచ్చాయి డిజిటల్ ఆఫర్ తో 21 మందికి సంవత్సరానికి రూ.7 లక్షల ప్యాకేజ్ తో, నింజా ఆఫర్ తో 115 మందికి సంవత్సరానికి రూ. 3 లక్షల ప్యాకేజ్ తో ఉద్యోగ అవకాశాలు




వచ్చినట్లు తెలిపారు గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాశాలలో ఎక్కువ శాతం ఉద్యోగ అవకాశాలు పొందడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు ప్రభుత్వం అందించిన ఫీజు రీయంబర్స్మెంట్ ద్వారా చదువుకొని ఉద్యోగాలు పొందిన విద్యార్థులు ఎక్కువమంది ఉన్నారన్నారు భవిష్యత్తు తరాలు బాగుండాలి అంటే చదువే మార్గమన్నారు ఉద్యోగాలు సాధించిన వారిని మరి కొంతమంది విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పేదరికానికి చదువు అడ్డు కాదని కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు ప్రముఖ గ్లోబల్ ఐటి సేవల కంపెనీలలో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ( టిసిఎస్ )లో తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తం చేసింది అదేవిధంగా విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఉద్యోగం సాధించడానికి కృషి చేసిన ఎస్ఆర్ఐటి యాజమాన్యానికి మరియు బోధకులకు ధన్యవాదాలు తెలిపారు మారుమూల గ్రామాల నుంచి వచ్చిన తమకు కళాశాల యాజమాన్యం చదువు విషయంలో జాగ్రత్తలు తీసుకొని ఉన్నత స్థాయికి తీసుకొచ్చినందుకు రుణపడి ఉంటామన్నారు తెలిపారు.

# రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం నవంబరు 29సూర్య న్యూస్ :**జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ధాన్యం సేకరణ జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలోని పలు మిల్లులు, రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ బందరు మండలంలోని సుల్తాన్ నగరంలో సీతా రామాంజనేయ రైస్ మిల్లును తనిఖీ చేశారు. అదేవిధంగా ఎస్ ఎన్ గొల్లపాలెంలో రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యంలోని తేమ శాతాన్ని కొలిచి నమోదు చేయడం, ట్రక్ షీట్ జనరేషన్, ధాన్యాన్ని వాహనంలో మిల్లుకు తరలించడం వంటి ప్రక్రియలు సజావుగా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ధాన్యం ఒకసారి మిల్లుకు చేరుకున్న వెంటనే అన్లోడ్ చేయించాలని లేనిపక్షంలో జాప్యం కారణంగా వాహనానికి అదనపు కిరాయి చెల్లింపు, ఇతర సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఖాళీ లేని మిల్లులకు ధాన్యాన్ని పంపవద్దని సిబ్బందికి సూచించారు. ఇతర జిల్లాలలోని మిల్లులకు సైతం





ధాన్యాన్ని పంపవచ్చని, అవసరం మేరకు తరలించాలని సూచించారు. ఇదే క్రమంలో ఆయన ఉయ్యూరు మండలం చినఓగిరాలలో రైస్ మిల్లుతో పాటు అదే గ్రామంలోని రైతు సేవ కేంద్రం, అదేవిధంగా కంకిపాడు మండలం పొద్దుటూరు టోల్గేట్ వద్ద బాలాజీ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉయ్యూరు ఆర్డిఓ బివిఎస్ హేలా షారోన్, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# గడ్డివాము దగ్ధం - రూ.30వేలు ఆస్తి నష్టం

**ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు బాగోడి చిన్న మారెన్న వినతి**

**హొళగుంద నవంబర్ 29 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ఇందిరా నగర్ వద్ద ఉన్న బాగోడి చిన్న మారెప్పకు సంబంధించిన గడ్డివాము అగ్నికి ఆహుతైనట్లు స్తానికులు




తెలిపారు. ఈ సందర్భంగా అప్పుడే పొలం నుండి వాముదొడ్డికి తరలించన గడ్డివాము ఉన్నట్టుండి అగ్నికి ఆహుతి కావడంతో స్థానికులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని అగ్నికి ఆహుతవుతున్న గడ్డివామును నీటిని చల్లి రక్షించే ప్రయత్నం చేశారు. కానీ గడ్డి అగ్నికి ఆహుతి సగం సగం గా కాలి పనికి రాకుండా పోయిందని బాధితుడు బాగోడి చిన్న మారెన్న ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు పూర్తిగా ఆరు ఎకరాల గడ్డి పశువుల కోసం తీసుకొచ్చామని తీసుకొచ్చిన గట్ట రెండు గంటల్లోనే ఈ విధంగా అగ్ని దాటికి కాలిపోవడంతో జాబు పూర్తిగా నష్టపోయామని సుమారు 30 వేల రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లినదని దర్యాప్తుకు వచ్చిన విఆర్ఓ తిప్పన్న, వీఆర్ఏ పంపలు పేర్కొన్నారు. బాధితుడికి ప్రభుత్వమే ఆదుకొని పశుగ్రాసం అందేలా చూడాలని అలాగే నష్టపరిహారాన్ని సైతం అందించాలని వారు కోరారు.

## లారీ ఢీకొన్న ప్రమాదంలో
# యువకుడు మృతి

**దేవనకొండ నవంబర్ 29 సూర్య న్యూస్:** మోటార్ సైకిల్ ను లారీ వెనుక నుండి ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.




మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవనకొండ క్రాస్ రోడ్ లో హోటల్ నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్న హనీఫ్ కుమారుడు అబ్దుల్ కలాం(18) సోదరి కర్నూలు పట్టణంలోని నన్నూరు టోల్గేట్ సమీపంలోని నారాయణ కాలేజీలో ఇంటర్ చదువుతుంది. ఆధార్ కార్డులో పేరులోని పదాలు తప్పుగా ఉన్నాయని వాటిని సరే చేయాలని కాలేజ్ యాజమాన్యం సూచించడంతో ఆధార్ కార్డు అప్డేట్ చేయించడానికి మోటార్ బైక్ పై అబ్దుల్ కలాం వెళ్తుండగా వెనుక వైపు నుండి వచ్చిన లారీ టిప్పర్ కే.ఏ.497266 డ్రైవర్ ఆ జాగ్రత్తతో అతివేగంతో ఢీకొంది. అపస్మారక స్థితికి చేరుకున్న యువకుడు ఫోనులో కుటుంబ సభ్యులకి సమాచారం తెలిపారు. తీవ్ర గాయాల గురైన ఆ యువకుడిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో కుటుంబ సభ్యుల రోధన మిన్నంటాయి. చేతికొచ్చిన కుమారుడు మరణించడం, ఒక్కడే కావడంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. కర్నూలు తాలూకా స్టేషన్లో మృతుని తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దొమ్మేరులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**కొవ్వూరు నవంబర్ 29 సూర్య న్యూస్ :** జిల్లాలోని కొవ్వూరు మండలంలో ఉన్న దొమ్మేరు గ్రామంలో ది 28-11-2024 తేదీన ఉదయం ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం దొమ్మేరు మరియు దొమ్మేరు సావరంలో 3,4,5,6,9,10,11,12 వ వార్డులలో, బస్టాండ్,గణేష్ కాలనీ,అనంతలక్ష్మి కాలనీలలో నాయకులు మరియు కార్యకర్తల సహకారంతో రాత్రి 9 గంటల వరకు విజయవంతంగా జరిగింది ఈ సందర్భంగా ప్రజలు మరియు కార్యకర్తల నుండి విశేషమైన స్పందన లభించి ఎంతోమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నమోదు చేసుకున్నారు నమోదు చేసుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను ఈ కార్యక్రమం ఇంకా కొనసాగుతో ఉంటాది ఈ సందర్భంగా ఇంకా ఎవరైనా ఉంటే నమోదు చేసుకోగలరు అని దొమ్మేరు గ్రామ టిడిపి నాయకులు కె. వి. కె రంగారావు తెలిపారు .






# లక్ష్యసాధన దిశగా విద్యార్థులు శ్రమించాలి

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట నవంబర్29 సూర్యన్యూస్** లక్ష్యసాధన దిశగా విద్యార్థులు శ్రమించాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన - 2024 స్పోర్ట్స్ మీట్ ను శుక్రవారం తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుకున్న లక్ష్య సాధన దిశగా విద్యార్థులు అడుగులు వేయాలన్నారు. పట్టుదలతో శ్రమిస్తే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోగల ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు,స్కూలు యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల మాధవరంలో
# అవగాహన సదస్సు

**మంత్రాలయం నవంబర్ 29 సూర్య న్యూస్** మండల పరిధిలోని మాధవరం గ్రామం లో మంత్రాలయం సిఐ రామాంజులు ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాల పట్ల అవగాహన




పోస్టర్ల ల ద్వారా నిర్వహించారు. ముందుగా సిఐ మాట్లాడుతూ ఫేక్ వెబ్సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని స్థానికులు సూచించారు. సైబర్ నేరాలు 1930 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే సైబర్ పోస్టర్ల ద్వారా స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆర్టీఓ కె. సి సిరదీప్తి, మంత్రాలయం ఎస్సై పరమేష్ నాయక్, మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఎరుకుల లక్ష్మీకాంత్ పై దాడి చేసిన వారి పై
# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**లక్ష్మీకాంత్ ఇంటిని వారికే అప్పజెప్పాలని డిమాండ్**

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 29 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని తుమ్మచెనుపల్లె గ్రామ నివాసి ఏరుకుల లక్ష్మీ కాంత్ పై అగ్రవర్ణాల వారు దాడి చేసిన వారిపై ఎస్,సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసాయి. శుక్రవారం ఎరుకుల, గిరిజన,దళిత సంఘాలు ముక్త కంఠంతో ఎరుకుల లక్ష్మి కాంత్ ల పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. నాగరాజు, గిరిజన సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు కే. హరినాథ్, డిహెచ్పిహెచ్ జిల్లా కార్యదర్శి చిన్నం కాలయ్య లు సంయుక్తంగా మాట్లాడుతూ 1998 సంవత్సరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుమ్మ చెను పల్లి కి చెందిన ఏరుకుల లక్ష్మీకాంత్ కు రెవెన్యూ అధికారులు మంజూరు చేసిన ఇంటిని ఆక్రమించుకొని కొంతమంది అగ్రవర్ణాలు వారు దౌర్జన్యంగా లక్ష్మీకాంత్ పై దాడి చేయడమే కాకుండా ఆమె ఇంటిని జెసిబి ద్వారా ధ్వంసం




చేశారు. అడిగితే కులం పేరుతో దూషిస్తూ నీకు దిక్కున చోట చెప్పుకోమని దౌర్జన్యం చేశారు. లక్ష్మీకాంత్, భర్త భగవంతుడు భాకరాపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కేసు నమోదు చేయకపోవడం శోచనీయమన్నారు. లక్ష్మీకాంత్ పై దాడి చేసిన అగ్రవర్ణాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి 1998 సంవత్సరంలో లక్ష్మీకాంత్ కు మంజూరు చేసిన ఇంటిని ఆమెకు స్వాధీనం చేసి ఎరుకల కుటుంబానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు అనంతరం చిన్నగొట్టిగల్లు మండల డిప్యూటీ తాసిల్దార్ .వాసుదేవ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. భాకరాపేట పోలీస్ స్టేషన్ అధికారులతో చర్చించి దాడి చేసిన వారిపై కేసును వెంటనే నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఏరుకుల ప్రజా సంక్షేమ సేవా సంఘం నెల్లూరు జిల్లా నాయకులు ఎస్.ఆనంద్ ఎన్ మునిరాజా ,ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సి. ప్రసాద్ ,సహాయ కార్యదర్శి ఈశ్వరమ్మ ,నాయకులు రామాంజనేయులు, రాజేష్ ,రేణుకమ్మ ,సుప్రజ ,నాగరత్నమ్మ, గీత ,తదితరులు పాల్గొన్నారు.


సూర్య



## కుష్టు వ్యాధిపై విద్యార్థులకు...
# అవగాహన కల్పించిన అధికారులు

**యాడికి నవంబర్ 29 సూర్య న్యూస్** మండల కేంద్రంలో ఉన్నటువంటి నిట్టూరు జెడ్ పి హెచ్ పాఠశాల నందు శుక్రవారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా





విద్యార్థులకు లెప్రసీ పైన అవగాహన కల్పించడం జరిగింది. చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్ళు కాలు వేళ్ళు వంకర తిరిగి అంగవైకల్యం రావడము ఇలాంటి లక్షణాలుంటే మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను పరీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రామచంద్ర సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ , ఎం.ఎల్.హెచ్.పి హర్షిత, ఏఎన్ఎం సరస్వతి , ప్రధానోపాధ్యాయులు శివరామిరెడ్డి మరియు ఆశా కార్యకర్త రాజేశ్వరి మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

**వైకుంఠం ప్రసాద్-జ్యోతిల ఆదేశాలతో ముమ్మరంగా సాగుతున్న తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**కర్నూలు బ్యూరోనవంబరు 29 సూర్య న్యూస్:** కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని పార్టీ సీనియర్ నాయకుడు , తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం ప్రసాద్






చౌదరి ,జ్యోతి దంపతులు అన్నా రు. శుక్రవారం వారు కర్నూలు జి ల్లా ఆలూరు నియోజకవర్గం కేం ద్రంలోని ఆరు మండలాలలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్ర మం నిర్వహించారు. వైకుంఠం ప్రసాద్ జ్యోతి దంపతుల ఆదేశాల మేరకు జిల్లా తెదేపా అధి కార ప్రతినిధి బెంగళూరు కిషోర్ తదితరులు ఆలూరు పట్టణంలోని పదవ వార్డు మరియు ఇతర వార్డులలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలందరికీ ప్రమాద బీమా కింద ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తుందని, అంతేకాకుండా ప్రతి ఒక్కరూ కార్యకర్తలు సభ్యత్వ నమోదును చేసుకున్నట్లయితే పార్టీ ద్వారా వారందరికీ ప్రభుత్వ పథకాలతో పాటు, పార్టీ అందించే సంక్షేమ పథకాలు కూడా ముందస్తుగా చేరుతాయని వారు సూచించారు. ఈ కార్యక్ర మంలో వైకుంఠంప్రసాద్జ్యోతి అభిమానులు, తెదేపాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుండా నరసింహులు వర్ధంతి చవ్వా అశ్వర్థమ్మ
# వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

**కుండా నరసింహులు సేవలు చిరస్మరణీయం**

**యాడికి నవంబర్ 29 సూర్య న్యూస్** మండలంలోని చవ్వా వృద్ధాశ్రమంలో స్వర్గీయ కుండా నరసింహులు సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు.యాడికి



ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ సెక్రెటరీగా పని చేసిన కుండా నరసింహులు 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం చవ్వా అశ్వర్థమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆయన కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ సొసైటీ సెక్రటరీగా నరసింహులు రైతులకు అందించిన సేవలను కొనియాడారు.రైతులకు రుణ సదుపాయం కల్పించడంలో, విత్తన పంపిణీ కార్యక్రమాలలో ఆయన సేవలు అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఆయన సతీమణి, రిటైర్డ్ టీచర్ కుండా చౌడమ్మ, కుమారుడు లక్ష్మినారాయణ, కోడలు రమాదేవి, మనవడు సాయి నృసింహ, వృద్ధాశ్రమ ప్రెసిడెంట్ బాలయ్య,నిర్వాహకులు, పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు
# నిర్వహించిన వైద్యులు

**దగదర్తి నవంబర్ 29 సూర్య న్యూస్** దగదర్తి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈరోజు దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికార్లు మరియు సిబ్బంది ఆర్



బి ఎస్ కె కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తదుపరి డాక్టర్ అఖిల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఐరన్ మాత్రలు క్రమంతప్పకుండ తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అఖిల , డాక్టర్ అలైఖ్య , సూపర్ వైజర్ విజయ్మ ఆరోగ్య సిబ్బంది రవీంద్ర, గుల్జార్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమామి తబ్లిగే ఇస్తామా పనులను పరిశీలించిన మంత్రి ఫరూక్

**నంద్యాల/ఆత్మకూరు నవంబర్ 29 సూర్య న్యూస్** ఆత్మకూరులో జరగబోయే ఉమామి తబ్లిగే ఇజ్తెమ ఏర్పాట్లను శుక్రవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్.యం.డి ఫరూక్ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మరియు ముస్లిం మత పెద్దలు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ ఆత్మకూరులో జరగబోయే ఉమామి తబ్లిగే ఇజ్తెమా కు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఇస్తామాకు వచ్చే వారు పోలీస్ వారికి రెవెన్యూ వారికి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి అన్ని డిపార్ట్మెంట్ల వారికి సహకరించాలన్నారు ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే అక్కడున్నటువంటి అధికారులకు తెలియజేయాలని తెలిపారు అలాగే ఇస్తామాను జయప్రదం చేయాలని కోరారు గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు కర్నూలులో నన్నూరు టోల్ ప్లాజా దగ్గర కూడా ఇస్తామాను ఏర్పాటు చేయడం జరిగిందని అప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఇస్తామాకు 10 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు అప్పుడు అధికారుల సహకారంతో ఇస్తామను జయప్రదం చేయడం జరిగిందని అలాగే మరొకసారి నంద్యాల జిల్లా ఆత్మకూరులో ఇస్తామాకు అవకాశం కల్పించడం ఆ అల్లా దయనే అని ఈ అవకాశాన్ని కూడా మనమందరం సద్వినియోగం చేసుకొని జయప్రదం చేయాలని కోరారు . అలాగే ఇస్తామాకు వచ్చేవారి కోసం నిర్వాహకులు కమిటీలను ఏర్పాటు చేసుకొని ఎలాంటి





అసౌకర్యం కల్పించకుండా కమిటీ వారు అన్ని చర్యలు తీసుకుని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఇస్తామాకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని డిపార్ట్మెంట్ల వారి సహకారంతో ముందుకెళ్లాలని కోరారు . కమిటీలను ఏర్పాటు చేసుకొని అందరి కోఆర్డినేషన్ తో పనులు చేసుకోవాలని కోరారు ఇస్తామాకు ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలంటే మాకు తెలియజేయాలని అలాగే ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నా నియోజకవర్గంలో ఇస్తామాను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని ఏర్పాట్లను , సౌకర్యాలను శరవేగంగా నిర్వహిస్తామన్నారు . ఇస్తామా ను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్ని డిపార్ట్మెంట్ కోఆర్డినేషన్ తో పనిచేయాలని తెలిపారు ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అలాగే పార్కింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు అలాగే హెల్ప్ డిస్క్ ను కూడా ఏర్పాటు చేస్తామని ఏదైనా సహాయం కావాలంటే అక్కడ అడిగి తెలుసుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు , అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రవి కృష్ణకు ప్రతిష్టాత్మక
# జాతీయ ఐఎంఏ పురస్కారం

**డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలి స్మారక సామాజిక సేవా పురస్కారం**

**25 సంవత్సరాల సామాజిక సేవకు ఐఎంఏ జాతీయస్థాయి గుర్తింపు**

**నంద్యాల టౌన్ నవంబర్ 29 సూర్య న్యూస్ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతి ఏటా జాతీయ మహాసభల సందర్భంగా ప్రధానం చేసే పురస్కారాలను ప్రకటించారు.



జాతీయస్థాయిలో ప్రతి ఏటా నిస్వార్ధ సామాజిక సేవలు చేసిన ఒకరికి ప్రకటించే ప్రతిష్టాత్మక డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలి స్మారక పురస్కారానికి ఈ సంవత్సరం నంద్యాలకు చెందిన ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవికృష్ణను ఎంపిక చేసినట్టుగా జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అశోకన్, డాక్టర్ అనిల్ నాయక్ ఢిల్లీలో ప్రకటించారు. గత పాతిక సంవత్సరాలుగా నిర్విరామంగా డాక్టర్ రవి కృష్ణ నంద్యాలలో చేస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లుగా పురస్కార ప్రకటనలో తెలియజేశారు. ఈ పురస్కారాన్ని డిసెంబర్ 27, 28వ తేదీలలో హైదరాబాదులో జరగనున్న 99వ ఐఎంఏ జాతీయ మహాసభలలో అందజేయనున్నారు. ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,తక్షణ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జయచంద్ర నాయుడు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణి ధర్, రాష్ట్ర శాఖ ఆర్థిక కార్యదర్శి డాక్టర్ తుమ్మల కార్తీక్, నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనీల్ కుమార్ తదితరులు డాక్టర్ రవికృష్ణను అభినందించారు.

## సాగులో ఉన్న భూములలో...
# ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు

**ఉదయగిరి నవంబర్ 29 సూర్య న్యూస్** కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ పంటలు పండిస్తున్న సాగు పొలాలలో ప్రభుత్వ భూములని బోర్డులు వెలవడం సంబంధిత



దళిత రైతులకు గొంతులో ఎలక్కాయ పడ్డయింది. వివరాల్లోకి వెళితే ఉదయగిరి మండలం నేలటూరు పంచాయతీ సర్వరాబాద్ గ్రామంలో సాగులో ఉన్న పొలాలలో హఠాత్తుగా రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమని బోర్డులు నాటడం చర్చనీయాంశంగా మారింది. సర్వే నెంబర్ 740 లో గల భూమి సుమారు పది ఎకరాలు, 1977లో దళితులకు ఇచ్చినట్లు పక్కా ఆధారాలతో ఉన్నప్పటికీ, ఇలా ప్రభుత్వ భూమిని బోర్డులు నాటడంతో సంబంధిత వారు ఆందోళనకు గురవుతున్నారు.ఈ సందర్భంగా పై అధికారులు , ప్రభుత్వం స్పందించి మా అనుభవంలో ఉన్న భూములను మాకు చెందేలా చర్యలు తీసుకోవాలని వారు విన్నవించుకుంటున్నారు.

## తొలిరోజే 100 శాతం పెన్షన్ల
# పంపిణీని పూర్తిచేయండి

**జిల్లాలో 2,31,127 పెన్షన్లకు రూ. 97.93 కోట్లు విడుదల**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 29 సూర్య న్యూస్** డిసెంబర్ 1 ఆదివారం నేపథ్యంలో ముందురోజే నవంబర్ 30న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని తొలిరోజే 100 శాతం పెన్షన్ల పంపిణీకి అధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్డీఏ పీడీ ఆర్డీవోలు మునిసిపల్ కమిషనర్లు ఎంపీడీవోలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసే లా దిశానిర్దేశం చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏవైనా చిన్నచిన్న సమస్యలుంటే వెంటనే సరిదిద్ది ఉదయం ఆరు గంటల నుంచే



పెన్షన్ల పంపిణీని ప్రారంభించాలని జిల్లాలో 2,31,127 పెన్షన్లకు రూ. 97.93 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సామాజిక భద్రతను పెంచే ఉద్దేశంతో పెన్షన్ల పంపిణీని మరింత సరళీకృతం చేసిందన్నారు. వివిధ కారణాల వల్ల రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో ఆ మొత్తాన్ని ఒకేసారి చెల్లించేందుకు అవకాశం కల్పించిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తి మరణిస్తే అతని భార్య మరుసటి నెల నుంచే స్పౌజ్ పెన్షన్ (వితంతు పెన్షన్) పొందేలా వీలుకల్పించినట్లు వివరించారు. దీనికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.టెలీకాన్ఫరెన్స్లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెన్షన్లు పంపిణీ

**విడవలూరు నవంబర్ 29 సూర్య న్యూస్** డిసెంబర్ నెల ఒకటో తేదీ పంపిణీ చేయవలసిన పెన్షన్ నవంబర్ 30 శనివారం ఒకరోజు ముందే పంపిణీ చేస్తున్నట్లు విడవలూరు ఎంపీడీవో నగేష్ కుమారి తెలిపారు. 30వ తేదీ పూర్తి కాకపోతే రెండో తేదీ పెన్షన్ పంపిణీ జరుగుతుందన్నారు. గత నెల పెన్షన్ పొందని వారికి గత నెల పెన్షన్ మరియు ఈనెల కలిపి రెండు నెలల పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. వృద్ధాప్య పెన్షన్ దారు ఎవరైనా మృతి చెందితే భర్త లేక భార్యకు పెన్షన్ తదుపరి నెల నుండి అందేలా రాష్ట్ర ప్రభుత్వం వెసులు బాటు కల్పించిందనీ చెప్పారు. సంబంధిత వివరాలు ప్రతి నెల 15వ తేదీ లోపు సచివాలయం నందు సమర్పించవలెను లేని ఎడల ఆనాటికి రెండో నెల నుండి పెన్షన్ మంజూరు అవుతుందన్నారు.

## గిరిజన న్యాయ విద్యార్థి ఇస్లావత్ శ్రావ్యా మృతికి బాధ్యులను
# కఠినంగా శిక్షించాలి : గోర్ సేన

**మహబూబాబాద్ నవంబర్ 29 సూర్య న్యూస్:** గిరిజన న్యాయ విద్యార్థి ఇస్లావత్తు శ్రావ్య మృతి ముమ్మాటికి ప్రభుత్వ హత్య కారాగులైన వారిని కఠినంగా శిక్షించాలి. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి మెమొరండం అందించడం జరిగింది.ఈ సందర్భంగా గోర్ సేన రాష్ట్ర కోశాధికారి బోడ హరిలాల్ నాయక్, మరియు గోర్ సేన మానుకోట జిల్లా అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ... ఇస్లావత్ శ్రావ్యా మృతికి గల కారణాలను పోలీసు శాఖ వారు మరియు ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉండడం దుర్మార్గమని అన్నారు. నెలకు ఒకటి రెండు అమ్మాయి పై రేప్ మర్డర్ హత్యలు జరుగుతుంది. మా గిరిజన జాతి పిల్లలే దొరుకుతున్నారా, ఈరోజు శ్రావ్య మొన్న ప్రీతి అంతకుముందు చైత్ర లక్ష్మి కోటేశ్వరి ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది గిరిజన పిల్లలు బయటికి వస్తారు. చెప్పని పేర్లు బయటికి రాని ఆడపిల్లల పేర్లు చాలా ఉంది గత ప్రభుత్వం ఉన్నప్పుడు మా గిరిజనులపైనే మానభంగాలు



హత్యలు జరిగాయి, కానీ ఈ ప్రభుత్వమైనా మాకు న్యాయం జరుగుతుంది. అనుకుంటే ఎలాంటి న్యాయం జరగట్లేదు కనీసం పరామర్శించడానికి కూడా వెళ్ళని పరిస్థితి అంత దుర్మార్గం మా గోర్ గిరిజన అంత చులకనన! ఇప్పటికైనా ప్రభుత్వం శ్రావ్య మృతికి కారకులైన సీనియర్ లాయర్స్ పై నవీన్ విజయ్ వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పోలీస్ శాఖ వారిని గోర్ సేన డిమాండ్ చేస్తుంది మృతి చెందిన శ్రావ్య కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేజ్ మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ శ్రావ్య కి న్యాయం జరగని ఎడల రాస్తారోకోలు ధర్నాలు రాష్ట్రం మొత్తం ఉద్రిక్తత నీ ఉంటారని దీనికి ప్రభుత్వమే బాధ్యులని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోర్ సేన నాయకులు. రాష్ట్ర కోశాధికారి బోడ హరిలాల్ నాయక్ జిల్లా అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్, బయ్యారం మండల అధ్యక్షుడు లావిడియా హరిలాల్ నాయక్, గోపాల్ నాయక్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## విలేకరులపై పెట్టిన....
# ఎస్సీ ఎస్టీ కేసు కొట్టివేత

**మణుగూరు నవంబర్ 29 సూర్య న్యూస్:** ఎస్సీ ఎస్టీ కేసులో మణుగూరుకు పట్టణానికి చెందిన విలేకరులపై 2019 లో నమోదైన కేసును కొట్టి వేస్తూ ఖమ్మం ఎస్సీ ఎస్టీ స్పెషల్



కోర్ట్, డిస్టిక్ సెషన్ న్యాయమూర్తి దేవినేని రాం ప్రసాదరావు శుక్రవారం తీర్పును వెల్లడించారు. గతంలో అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేసిన గూగులోతు మంగిలాల్ ఫిర్యాదు మేరకు 2019 లో విలేకరులు మాచర్ల శ్రీనివాస్, లింగ శ్రీనివాస్, మారాసు సుధీర్ పై మణుగూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సీ ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదయింది. విచారణ అనంతరం జర్నలిస్టులపై నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును కొట్టివేస్తూ శుక్రవారం అనగా 29.11.2024 ఖమ్మం ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోర్ట్, డిస్టిక్ సెషన్ న్యాయమూర్తి దేవినేని రాంప్రసాదరావు తీర్పునిచ్చారు. కేసులో సరైన సాక్షాధారాలు నిరూపణ కానందున కేసు కొట్టివేస్తున్నట్లు తీర్పు వెల్లడించినారు. విలేకరుల తరపున న్యాయవాదులుగా తేలూరి వెంకటేశ్వరరావు, మిరియాల సైదేశ్వర రావు బలమైన వాదనలు వినిపించి కేసును గెలిపించడంలో కీలక పాత్ర పోషించారు.

# బాబా ఫక్రుద్దీన్ ఉరుసు కార్యక్రమం





**యాడికి,నవంబర్ 29 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని గ్రామ సమీపంలో వెలిసిన బాబా ఫక్రుద్దీన్ ఉరుసు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కుల మతా లకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పాతేహాలు నిర్వహించారు. అనంతరం ఉరుసు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ ఉరుసు కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేమకల్లు ఆంజనేయ స్వామి ఆలయాన్ని
# దర్శించుకున్న- ఎమ్మెల్యేలు



**రాయదుర్గం నవంబర్ 29 సూర్య న్యూస్** బొమ్మనహాల్ మండలం నేమకల్లుకు శనివారం సీఎం చంద్రబాబు రానున్న నేపథ్యంలో జిల్లా ఎమ్మెల్యేలు శుక్రవారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎమ్మెల్యేలు నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణి, కాల్వ శ్రీనివాసులు, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో
# ప్రతి ఒక్క తెదేపా నాయకుడు కార్యకర్త పాల్గొనాలి

**ఆలూరు తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్.**


**కర్నూలు బ్యూరో నవంబర్ 29 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యూత్ ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న పెన్షన్ పథకమును



ముందస్తుగా చేపడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే పెన్షన్ కార్యక్రమం ఒకటో తారీఖున ప్రారంభమవుతుంది, కానీ ఒకటో తారీకు ఆదివారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగానే పింఛనుదారులకు శనివారం నాడు పింఛను వంచి పెట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ పిలుపుమేరకు కార్యకర్తలు పింఛను పంపిణీ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. అలాగే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆస్పరి మండలం కారుమంచి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను సైతం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు.

## అనారోగ్యంతో తహసిల్దార్
# భరత్ కుమార్ మృతి

**రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఘన నివాళి**



**గోరంట్ల నవంబర్ 29 సూర్య న్యూస్** తహశీల్దారు మోదుపల్లి భరత్ కుమార్ శుక్రవారం తెల్లవారు జామున అనారోగ్యం తో మృతి చెందారు, విషయం తెలుసుకున్న గోరంట్ల మండల తహసిల్దార్ నందు కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ రెవెన్యూ సహాయకులు, ప్రగాఢ శ్రద్ధాంజలిని ఘటించారు, గోరంట్ల చిలమత్తూరు పరిగి పెనుగొండ తదితర ప్రాంతాలలో డిప్యూటీ తహసిల్దార్ గా తహసిల్దార్ గా పనిచేసి అందరి మన్నలను పొందిన తహసిల్దార్ భరత్ కుమార్ చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపం తెలిపారు, అలాగే వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని కోరారు,భరత్ కుమార్ చిత్రపటానికి పూల మాలలతో మౌనం పాటించి,శ్రద్ధాంజలి ఘటించారు,కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## కాకినాడ పోర్టు ద్వారా తరలి పోతున్న....
# రేషన్ బియ్యంపై ఉప ముఖ్యమంత్రి పరిశీలన

**సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**కాకినాడ బ్యూరో నవంబర్ 29సూర్య న్యూస్** కాకినాడ పోర్ట్ ఆఫీసర్ ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్,సివిల్ సప్లై డీ ఎస్ ఓ




ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా క్షేత్ర స్థాయి లో పరిస్థితులు అలా లేవని ఆగ్రహం అసలు ఈ రవాణా మూలాలపై ఉక్కు పాదం మోపాలని కొంత మంది అధికారుల వలన మొత్తం వ్యవస్థ కే చెడ్డ పేరు వస్తుందని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కాకినాడ పోర్టు నుంచి ఇంత పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అలాగే ప్రభుత్వం ఈ అక్రమ రవాణా ను ఆపాలని ఎంత ప్రయత్నించినా



ఆగటం లేదంటే అసలు దోషులకు కఠినమైన శిక్షలు అమలు చేయాలని లేకుంటే ప్రజలకు కూటమి ప్రభుత్వం పై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని పవన్ కళ్యాణ్ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు కొండబాబు తో ప్రస్తావించారు అసలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సంబంధిత శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్ ఇంకా అనేక ప్రభుత్వ శాఖల అధికారులు ఈ అక్రమ రేషన్ బియ్యం అరికట్టాలని ప్రయత్నిస్తుంటే జిల్లా సూపరెంట్ ఆఫ్ పోలీస్ రాకపోవడంతో పవన్ అసహనం



వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు పోలీసులు సమయమనంతో అక్రమ రవాణా అరికట్టాలని లేకుంటే సంబంధిత అధికారులు భాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ పర్యటన లో పవన్ కళ్యాణ్ తో పాటు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్, తుమ్మల పద్మజ, కడలి ఈశ్వరి, తదితర నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ నేరాలపై అవగాహన కరపత్రాలను విడుదల చేసిన ఎస్ఐ బాల నరసింహులు**

**హొళగుంద నవంబర్ 29 సూర్య న్యూస్:** జిల్లా ఎస్పి సూచనల మేరకు సైబర్ నేరాలు, మోసాల గురించి ప్రజలను అప్రమత్తము చేసి, వారికి అవగాహన కల్పించేందుకు



హొళగుంద పోలీస్ స్టేషన్ నందు ఎస్సై బాల నరసింహులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కన్నడ స్కూల్, తనూజ డిగ్రీ కాలేజ్, సుమౌర్య డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలు జరిగే విధానం గురించి అవగాహన కలిగి ఉండాలని, అపరిచితుల నుండి వచ్చే వీడియో కాల్స్ కానీ, అపరిచిత యాప్లు, లింకులకు కానీ రిసీవ్ చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని, ఎవరికి కూడా మన వ్యక్తిగత వివరాలు బ్యాంకు సంబంధించిన వివరాలు చెప్పకూడదని తెలిపారు.ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 నంబరు,పోలీస్ వారికి కాల్ చేసి తగిన సహాయం పొందాలని సూచించారు.

## కస్తూరిబా హైస్కూల్లో విద్యార్థులకు లింగ వివక్షత నిర్మూలనపై
# అవగాహన కార్యక్రమం

**యాడికి నవంబర్ 29 సూర్య న్యూస్** మండలంలోని వేములపాడు హైవే వద్ద గల కస్తూరిబా హైస్కూల్లో శుక్రవారం హెల్త్ ఎడ్యుకేటర్ విజయభాస్కర్ విద్యార్థులకు





అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ వివాహ వయస్సు ఆడపిల్లలకు 18 సంవత్సరాల అని, అబ్బాయిలకు 21 సంవత్సరాలు అని దీనిని అతిక్రమించిన వారు చట్టరీత్య శిక్షార్హులం అవుతారని తెలియజేశారు. అలాగే స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేయరాదని కేవలం పిండం యొక్క ఆరోగ్య పరిస్థితి మాత్రమే తెలియజేయాలని తెలిపారు. ఆడపిల్ల ఇంటికి ఆణిముత్యం అని ఆడపిల్లను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, ఎదగనిద్దాం అని తద్వారా సమాజం లో ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయల్ చెరువు విహెచ్సి సూపర్వైజర్ జె.షబ్బీర్ అహ్మద్, కేజీబీవీ ఎస్ ఓ నిర్మల, ఏ ఎన్ ఎం విజయలక్ష్మి తదితర కస్తూరిబా స్కూల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అదనపు ఇసీ మెంబర్‌గా
# చక్కా సూర్య ప్రకాష్ గుప్తా

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 29 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంకు చెందిన చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) ని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అదనపు ఇసీ



మెంబర్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) వృత్తి రిత్యా సాఫ్టవేర్ ఇంజనీర్ గా చేస్తూ రాష్ట్రం లో అన్ని జిల్లాల ఆర్యవైశ్యులతో సత్సంబంధాలు ఉండటంతో పాటు ఆర్యవైశ్యులకు ఎన్నో సేవలు అందించారు వీరు గతంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఐటి వింగ్ చైర్మన్ గా కూడా పనిచేశారు..వీరు సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) ని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అదనపు ఇసీ మెంబర్ గా నియమించారు.. ఈ సందర్భంగా చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ కి మరియు మహాసభ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు ఇంకా ఆర్యవైశ్యులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు..ఈ సందర్భంగా చక్కా సూర్య ప్రకాష్ గుప్తా (నాని) ని జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ మరియు ఆర్యవైశ్య ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్వాగతం పలికిన
# ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

**తూర్పుగోదావరి/ కోరుకొండ సెప్టెంబర్ 29 సూర్య న్యూస్ :** కాకినాడ పర్య టన నిమిత్తం మధురపూడి విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తులబలరామకృష్ణ గౌరవ పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. విమానాశ్రయంలో ఎమ్మెల్యే 'బత్తుల' కలిపి పుష్పగుచ్ఛని అందజేసి సాలువాతో సత్కరించారు. అనంతరం ప్రత్యేక కాన్వాయ్ బయలుదేరి పవన్ కళ్యాణ్ కాకినాడ వెళ్లారు. ఆయన వెంట రాష్ట్ర మంత్రి నాదెళ్ల మనోహర్ కూడా ఆయన వెంట ఉన్నారు.






# టిడిఆర్ ముసుగులో అక్రమ నిర్మాణం..!

**జోన్ 5 లో నిద్రిస్తున్న ప్లానింగ్..?**

**విశాఖపట్నం/మద్రిపాలెం/నవంబర్ 29 సూర్య న్యూస్** జీవీఎంసీ, జోన్5, 94వార్డు, జ్యోతి నగర్,మద్రిపాలెం సచివాలయం సంఖ్య 300 బిల్డింగ్ పర్మిషన్ నెంబర్, 1086/5676/బి/జడ్5/ఎంఈఎం/2023 తో అనాధికారిక అక్రమ నిర్మాణం జరిగింది,స్టిల్టు జి ప్లస్ టు అనుమతులు పొంది తర్వాత టిడిఆర్ ఉందంటూ రివిజన్ ప్లాన్ లేకుండానే టిడిఆర్ ముసుగులో అదనంగా రెండు అక్రమ నిర్మాణం నిర్మించారు ప్రోసిడింగ్ ఆర్డర్లో కూడా ఆరు యూనిట్ల పర్మిషన్ అనే ఉంది కానీ అక్కడ నిర్మాణం 10 యూనిట్లు జరిగింది ఈ యొక్క రోడ్డు మాస్టర్ ప్లాన్ లో లేదు కనెక్టివిటీ రోడ్డు లేకుండా బిల్డింగ్ ముందు మాత్రం 30 అడుగుల రోడ్డు ఉన్నట్టుగా చూపించారు ఈ నిర్మాణం ప్రక్కనే భారీ గేడ్డ ఉంది ఈ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ వారు ఎటువంటి అనుమతులు ఇచ్చారో తెలియకుండానే అప్రూవల్ చేసినట్టున్నారు టౌన్ ప్లానింగ్ ఆన్లైన్లోనే 6 యూనిట్లు నిర్మాణంగా చూపిస్తే నిర్మాణం మాత్రం పది యూనిట్లు జరిగిందంటే ఎవరిది తప్పిదము అధికారులు కళ్ళు





ు మూసుకుని అప్రూవల్సిస్తున్నారా బిల్డింగ్ కొరకు చెల్లించవలసిన ఫీజులు లక్షల 70 వేల మాత్రమే చెల్లించారు ఈ యొక్క నిర్మాణం వైనుక అనేకమైన అధికారులకు మధ్య ఒప్పందంతోనే నిర్మాణం కొనసాగుతున్నట్లు స్థానికుల ఆరోపిస్తున్నారు నిజానికి ఇక్కడ జి ప్లస్ టు అనుమతులు మాత్రమే ఉన్నాయి కానీ స్టిల్ టు జి ప్లస్ ఫోర్ గా నిర్మాణం చేసి అదనంగా రెండు అనాధికారిక నిర్మాణాలు వేసి ఉన్నారు. జీవీఎంసీ కమిషనర్ టీడీఆర్ ముసుగులో జరిగిన అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా సహకరించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుని అక్రమంగా నిర్మించిన నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని బాధ్యత గా వ్యవహరిస్తున్న సిసిపి,సిపి, కమిషనర్లు మీ యొక్క అక్రమాలపై దర్యాప్తు జరిపించాలని స్థానికులు కోరుతున్నారు కొనసాగింపు ఉంది.

సూర్య
శనివారం 30 నవంబర్, 2024

ఈ వి ఎమ్ లు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ గోడౌన్

# పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి

**రాజమహేంద్రవరం (సిటీ)నవంబర్29: సూర్య న్యూస్:** ఎఫ్ సి ఐ గోడౌన్ లో ఉన్న ఈ వి ఎమ్ గోడౌన్ ను కలెక్టర్ , రాజమండ్రీ ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్ తో కలిసి



సందర్శించడం జరిగింది. ఈ సంధర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఈవిఎమ్ లు భద్రపరచిన గోడౌన్ సందర్శించి, తనిఖీలు చేపట్టడం , సంబంధిత రిజిస్టర్ లో సంతకాలు చెయ్యడం జరిగిందన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలైన బ్యాలెట్ యూనిట్స్ పార్లమెంటు నియోజక వర్గాల, అసెంబ్లి నియోజక వర్గాల వారీగా ఈవిఎమ్ యూనిట్ ( బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్) నిరంతర సీసీ కెమెరాల ప్రత్యక్ష పర్యవేక్షణ లో స్ట్రాంగ్ రూమ్ లలో ఉంచడం జరిగిందన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించడం జరిగిందని, అనంతరం రిజిస్టర్ లో సంతకాలు చెయ్యడం జరిగింది. కలెక్టర్ వెంట ఈవిఎమ్ నోడల్ అధికారి రాజమండ్రీ ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, అర్బన్ తహసిల్దార్ పి హెచ్ జి ఆర్ పాపారావు, రెవిన్యూ , భద్రత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 17

# బాలికల బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలు

**బిక్కవోలు నవంబర్ 29 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు





68వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్ల వీర ప్రభాకర్ రావు వ్యవహరించగా ముఖ్యఅతిథిగా బిక్కవోలు మండల ఎస్సై వాసంశెట్టి రవిచంద్ర కుమార్ హాజరయ్యారు ముందుగా వందేమాతర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించి జాతీయ పతాకం క్రీడా పతాకాన్ని ముఖ్య అతిధులచే ఆవిష్కరించారు అనంతరం 13 జిల్లాల నుండి విచ్చేసిన క్రీడాకారులచే ముఖ్యఅతిథికి గౌరవ వందనాన్ని అందజేశారు రాష్ట్ర మరియు జాతీయ క్రీడాకారులచే క్రీడాజ్యోతిని ముఖ్యఅతిథి చేతుల మీదగా వెలిగించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి రవిచంద్ర కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి జీవితంలో ముందుకు వెళ్లాలని క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వాన్ని కూడా పొందవచ్చని ఆయన అన్నారు ఈ సందర్భంగా బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు విశేష కృషి చేసిన కీర్తిశేషులు మానుకొండ వీర రాఘవ రెడ్డిని కొనియాడుతూ వారికి సభాముఖంగా అంజలి ఘటించారు ఈ కార్యక్రమం రెండు రోజులపాటు జరగనున్నట్లు తూర్పుగోదావరి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి స్వామి తెలియజేశారు కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా డి ఎస్ డి ఓ శేషగిరిరావు స్టేట్అబ్జర్వర్ రజిని తూర్పుగోదావరి జిల్లా టిడిపి అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్ అనపర్తి జోన్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి కార్యదర్శి టీవీ రాఘవరెడ్డి సింహాద్రి రావు వై బంగారు రాజు మానుకొండ ధనరాజ్ అప్పారెడ్డి యువ రాజారెడ్డి ప్రభాకర్ రెడ్డి జావేద్ వికేఆర్ తంబి వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు క్రీడాభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా'కు శ్రీ సత్య సాయి జిల్లాకు

# రూ.114.29 కోట్లు విడుదల

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి :** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఈ నెల 30వ తేదీ పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారుడిసెంబర్ 1 తేదీన ఆదివారం కావడంతో ఒక రోజు ముందే 30వ తేదీ శనివారమే ఇంటింటికి వెళ్లి సిబ్బంది పింఛను సొమ్ము అందిస్తారన్నారు. అందుబాటులో లేని వారికి డిసెంబర్ 2 తేదీన అంద జేస్తారన్నారు. డిసెంబర్ నెలకు 2,65,277 మందికి రూ. 114.29 కోట్లు ప్రభుత్వం నుంచి విడుదలైందన్నారు. ఈ మొత్తాన్ని బ్యాంకు ఖాతాల్లో జమ చేశామన్నారు. ఒక నెల పింఛన్ తీసుకోకపోతే బకాయిలతో కలిపి రెండు నెల లకు ఒకేసారి ఇస్తామన్నారు. ఒకవేళ రెండు నెలలు తీసుకోకపోతే మూడో నెలలో మొత్తం అందజేస్తామన్నారు. శనివారం ఉదయం ఐదున్నర గంటలకే పింఛన్ పంపిణీ ప్రారంభించాలన్నారు. సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు పర్యవేక్షించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత మండలాల్లోనే ఉండాలని ఆదేశించారు. ప్రతి గంటకు సమాచారాన్ని కలెక్టరేట్ కు చేరవేయాలన్నారు. ఎండిఓ ల లాగిన్ లో ఈ ప్రక్రియను పరిశీలించాలన్నారు. పై ప్రకటనలో తెలిపారు.

## తల్లితండ్రుల కష్టాన్ని మరవరాదు : జిల్లా ఎస్పీ

**పుట్టపర్తి రూరల్:** తల్లిదండ్రుల కష్ట ఫలితమే మన భవిష్యత్తుకు పునాదులు అని వారి కష్టాన్ని ఎప్పుడు మరవరాదని, పదవి విరమణ అనంతరం వారిని బాగా చూసుకోవాలని




జిల్లా ఎస్పీ వి.రత్న ఆన్నారు. శుక్రవారం పదవి విరమణ పొందిన ఏ ఆర్, ఏ ఎస్ ఐ షామీర్ భాషను జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరె న్స్ హాల్లో పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ వి.రత్న పదవి విరమణ పొందిన ఏఆర్ ఏఎస్ఐ షామీర్ భాష దంపతులను శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరూ పదవీ విరమణ చేయడం సహజమేనని అందులో పోలీస్ శాఖ అంటే ఎంతో క్రమశిక్షణకు మారు పేరు అని అటువంటి పోలీస్ శాఖలో మీ విధి నిర్వహణలో అందించిన సేవలు మరవలేమన్నారు. పదవివిరణ తర్వాత కుటుంబంతో ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ఐ లు, వలి మహేష్, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు , ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ ఆర్ఎస్ఐలు వెంకటేశ్వర్లు ,వీరన్న, ఏ ఆర్ ఏ ఎస్ ఐ శ్రీరాములు, పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గద్దవాలిన గౌతమ మహాముని పుణ్యక్షేత్రం రోడ్డుకు మరమ్మత్తులు

**భక్తుల సౌకర్యార్థం రోడ్డుకు మరమ్మత్తులు..గ్రావెల్ తో గుంతలు పూడ్చివేత**

**గ్రామ సర్పంచ్ చౌడప్ప, సర్పంచ్ గౌరవ సలహాదారులు ప్రతాప్ యాదవ్**

**తుగ్గలి నవంబర్ 29సూర్య న్యూస్** మండలం పరిధిలోని బొందిమడుగుల గ్రామ మజార పంచాయతీ లింగనేని దొడ్డి







గ్రామంలో స్థానిక గద్వాల కొండలో కొలువైన శ్రీ గౌతమ మహాముని తిమ్మగురుడు స్వాముల వారి దేవాలయం నుంచి లింగనేనిదొడ్డి గ్రామం వరకు సుమారు మూడు కిలోమీటర్ల దూరం వరకు ఉన్న రోడ్డుకు పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ చౌడప్ప ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గౌరవ సలహాదారులు సలీంద్ర ప్రతాప్ యాదవ్ రోడ్డు మరమ్మతు పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సలహా దారులు ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ డిశంబర్ నెల రెండో వారంలో మొదలవుతున్న గద్వాల కొండలో కొలువైన శ్రీ గౌతమ మహాముని తిమ్మగురుడు స్వాముల వారి ఆరాధ నోత్సవాలు 13వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ఉన్నందున ఆరాధనోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వారికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు లింగనేనిదొడ్డి గ్రామం నుంచి గౌతమ ముని కొండ వరకు దాదాపు మూడు కిలోమీటర్ల వరకు ట్రాక్టర్లతో మట్టిని తరలించి రోడ్డుకు మరమ్మతులు చేయించడం జరిగిందని గ్రామ సర్పంచ్ సలహా దారులు ప్రతాప్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొందిమడుగుల మజారా పంచాయతీ ఉప సర్పంచ్ కొలుట్లమ్మ, గ్రామ గ్రామ మాజీ ఉప సర్పంచ్ చిన్న పులికొండ,వడ్డే సుంకన్న,ఎంపీపీ స్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ వెంకటేష్,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రామారావు,వడ్డే వీరేంద్ర,వడ్డే వెంకటేష్,రంగ నాయకులు మరియు గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కరెడ్డిని కలిసిన

గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం సొసైటీ ఛైర్మన్

# కురువ శ్రీనివాసులు



**కర్నూలు నవంబర్ 29 సూర్య న్యూస్:** గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం సొసైటీ ఛైర్మన్ కురువ శ్రీనివాసులు శుక్రవారం జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్క రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాలో గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలను జిల్లా అధ్యక్షుల వారి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వం గొర్రెల మేకల పెంపకం దారులకు సబ్సిడీపై బ్యాంకు రుణాలతో పాటు, గొర్రెలు మేకలను కూడా అందించి పెంపకం దారులకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. దీనికి స్పందించిన జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డి వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని సూచించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ధనుంజయ పరుల శేఖరు వెంకటరాముడు శివుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించాలి

**సిఐ వెంకట్ చలపతి**

**హలహర్వి నవంబర్ 29సూర్య న్యూస్** వాహనాల నడిపేవారు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు హెల్మెట్లు కచ్చితంగా ఉండాలని ఆలూరు సిఐ వెంకట చలపతి,ఎస్ఐ



చంద్ర అన్నారు. శుక్రవారం హలహర్వి మండలంలోని కర్ణాటక సరిహద్దు క్షేత్ర గుడి చెక్పోస్టో తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా కర్ణాటక మద్యం అమ్మిన తరలించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శేఖర్,పాండు,తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర ఎంపీపీల సమావేశంలో పాల్గొన్న

# బుక్కరాయసముద్రం ఎంపీపీ దాసరి సునీత



**బుక్కరాయసముద్రం నవంబర్ 29 సూర్య న్యూస్ :** విజయవాడలోని పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర ఎంపీపీల సమావేశంలో కమి షనర్ కృష్ణ తేజ ఐఏఎస్ అధికారినీ కలిసిన ఎంపీపీ దాసరి సునీత అదేవిధంగా మండల సమస్యలను వివరించి ప్రభుత్వం నుంచి మండలాలకి రావలసిన నిధులు పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు.

అబద్ధాలను అందంగా వల్లిస్తున్న

# మాజీ ముఖ్యమంత్రి

**వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ ఇవ్వాల్సిందే**

**మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 29 సూర్య న్యూస్:** అబద్ధాలను అందంగా వల్లిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందేనని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఒక ప్రకటనలో



పేర్కొన్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ సిగ్గులేకుండా శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకుంటు న్నాడని ఎద్దేవా చేశారు. విద్యుత్ రంగాన్ని భ్రష్టుపట్టించారని, అవగాహనలేని పాలన చేసి ప్రజలపై చార్జీల భారాలు మోపారని మండిపడ్డారు. ఇప్పుడు విజనరీ చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పడుతోందన్నారు. విభజనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నష్టం జరిగిందని, ఇక జగన్ పాలనతో ఏపీకి తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలిపేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందని, అందుకోసం స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌కు శ్రీకారం చుట్టిందని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పేర్కొన్నారు.

## రాజమండ్రి బస్టాండ్ వద్ద ఐ ఈ సి స్టాల్ ప్రారంభం

**హెచ్.ఐ.వి, ఎయిడ్స్ సుఖవ్యాధులు మరియు టి. బి వ్యాధులపై అవగాహన**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 29సూర్య న్యూస్:** రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినం 1వ తేదీ డిసెంబర్ ప్రతీ సంవతరం ప్రజలకు







అవగాహన కల్పించేదుకు అనేక కార్యక్రమములు నిర్వహించడము జరుగుతోందని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి కె ప్రకాష్ బాబు పేర్కొన్నారు. స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద హెచ్. ఐ. వి/ఎయిడ్స్" సుఖవ్యాధులు మరియు టి. బి వ్యాధులపై అవగాహన కల్పించేందు ఒక సమాచార ప్రచార కేంద్రమును (IEC Stall) ప్రారంభించారు. ఈ సందర్భంగా కె ప్రకాష్ బాబు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినము సందర్భంగా జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమములు మరియు "హెచ్. ఐ. వి/ఎయిడ్స్" పై విస్తృత ప్రచారము వైద్య ఆరోగ్య శాఖ వారు చేస్తున్నారని తెలియజేస్తూ యువత "హెచ్. ఐ. వి/ఎయిడ్స్" వ్యాధి పట్ల అవగాహన మెలగాలని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాను "హెచ్. ఐ. వి/ఎయిడ్స్" రహిత జిల్లాగా చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సిబ్బందితో, విద్యార్థిని విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పనతో...

# ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం

**సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

**రాజమహేంద్రవరం ( సిటీ) నవంబర్ 29 సూర్య న్యూస్:** రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) రూ. 2 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. స్థానిక తిలక్ రోడ్డులోని వారి కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కూటమిప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడి సంకల్పమన్నారు. అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని



పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందచేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రాజమండ్రిలో సీఎం సహాయ నిధి నుంచి ఒక్కచెక్కు కూడా ఇవ్వలేదని విమర్శించారు. తమ కూటమి అధికారంలోకి వచ్చిన ఈ ఐదు నెలల్లో ఇంతవరకు సుమారు రూ. 35 లక్షలు సీఎం సహాయ నిధి నుంచి తాను తీసుకువచ్చి అందచేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. మరో రూ. 60 లక్షలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా త్వరలో అందచే స్తామని భరోసా ఇచ్చారు. పేదలకు మెరుగైన వై ద్యం అందించడానికి రాజమండ్రి ప్రభుత్వ ఆసు పత్రిలో సదుపాయాలు కల్పిస్తున్నామని, సిబ్బంది పనితీరు మార్చుకోవాలని హెచ్చరించామని, మొ త్తంగా ఆసుపత్రి నుంచి ప్రక్షాళన చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.